# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 03, మే 2025 16 పేజీలు





16వ పేజీలో...

## భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులు.. నీట్‌పరీక్షపై మంత్రి సమీక్ష

- భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్‌డేట్ చేయాలి
- నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






## తడిసిన వరి ధాన్యంను కొనుగోలు చేస్తాం








16వ పేజీలో...

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-మహదేవపూర్‌లో ధాన్యం కొనుగోలు






## 63 మంది పోలీసు సిబ్బంది బదిలీ

-ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ కిరణ్ ఖరే

16లో...















## పక్కాగా నీట్ పరీక్ష నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నీట్ పరీక్షను సమర్థ వంతంగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. శుక్రవారం కలెక్టరెట్‌లోని కాన్ఫెరెన్స్ హాల్‌లో ఈ నెల 4వ తేదీన జరగబోయే నీట్-2025 పరీక్ష గురించి సంబంధిత 16వ పేజీలో




# దండకారణ్యంపై సాగుతున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలి

## తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన ప్రజ్ఞాసఘాలనాయకులు

ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ జగత్ సింగ్‌కు వినతి పత్రం అందించిన ప్రజా సంఘాల నాయకులు ఈ సందర్భంగా సీపీఐ నాయకులు ఊట్కూరి రాములు. శనిగరపు రాజ్ కుమార్.సాంబయ్య మాట్లాడుతూ కేంద్ర హోమ్ శాఖ మంత్రి 2026 సంవత్సరం వరకు నక్సలైట్ రహిత ప్రాంతంగా ఏర్పాటు చేస్తామని అనడం సరికాదని దండకారణంలో మావోయిస్టులు 300ల పై చిలుకు భద్రత బలగాల చేతిలో తుపాకీ తూటాలకు బలయ్యారు 1000కి పై గా అరెస్టు అయ్యారని కేంద్ర బలగాలు నరమేధానికి తేర లేపుతుండడం గమనించాల్సిన విషయం సతీస్గ ఢ్ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున యుద్ధ వాతావరణంలో తలపిస్తూ మావోయిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను హత్య చేయడం ఆపివేయాలి అని గిరిజనులను పదుల సంఖ్యలో సంపుతూ వారంతా నక్సలైట్ గా తప్పుడు ప్రచారం చేస్తూ అలాంటివి స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు ఎన్నో ఏళ్లుగా తప్పుడు కేసులు పెడ్తూ గిరిజనులు జైల్లో మగ్గుతున్న విషయాన్ని అధికారులు గమనించాల్సిన అవసరం ఉందని అన్నారు. అపరేషన్ కగార్ అనేది కేన్ద్ర మొదటిసారి ప్రవేశపెట్టింది కాదు అంతకుముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జన జాగారం అభియాన్. గ్రీన్ హార్ట్ సల్వాజూడుం. లాంటి కంపైనింగ్ లు కాంగ్రెస్ భాజపా ప్రభుత్వం చేపట్టి నక్సలైట్లను నిర్మించడంలో విఫలమయ్యారని ప్రభుత్వంతో చర్చలకు సిద్ధమే అని నక్సలైట్లు ప్రతిపాదనలు పంపిన సతీస్గ ఢ్ హోంమంత్రి విష్ణుశర్మ కేంద్ర హోం మంత్రి అమిత్ షా లు చర్చలు జరపాలని కౌవులు కళాకారులు మేధావులు రాజకీయ యోధులు ఈ విషయంపై చర్చలు జరపాలని ఈ సందర్భంగా అన్నారు ఇట్టి విషయంపై మండలం నుండి నాయకులు తాసిల్దార్ కు వినతి పత్రం అందించినట్లు వారన్నారు...ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు సిపిఐ సహాయ కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ వేముల కృష్ణకర్ రేణిగుంట్ల సాంబయ్య తండ మొ్నడయ్య కామెర లక్ష్మణ్ బి ఎస్ ఐ బిరుకూరి తులసిరామ్ గడ్డం రఘు కుక్కమూడి రాజేష్ ఎర్ర ప్రకాష్ సూర సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాడ వాడన పల్లె పల్లెనా సంవిదాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి

## గుమ్మడి సోమయ్య

మంగపేట మే2, ప్రభాతవార్త.

మంగపేట మండలంలోని ప్రతి ఊరులో జెండా పండుగ చేయాలని ఊర్లల్లో పార్టీ గద్దెలు లేని యెడల కచ్చితంగా గద్దెల నిర్మాణం చేయాలని క్రమశిక్షణ తో సీనియర్, జూనియర్ తేడా లేకుండా కలిసిగట్టుగా ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని మంగపేట మండల ఇంచార్జి గుమ్మడి సోమయ్య అన్నారు.రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న సూచనల మేరకు,ఈరోజు మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశనికి ముఖ్య అతిధిగా జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమ మండల ఇంచార్జి గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడారు. ఇవ్వాళ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత భావి భారత ప్రధాని ..రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు నిచ్చారని భారత రాజ్యాంగ నిర్మాత అపర మేధావి భారత రత్న



బాబాసాహెబ్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు ఈ దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో వాడ వాడనా పల్లె పల్లెనా బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఎంతయినా ఉందన్నారు జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారుకార్యకర్తల పోరాట ఫలితంగా నే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత మన ప్రజా ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి సంక్షేమ పథకాలుమహాలక్ష్మి తో ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ తో 5 నుండి 10 లక్షలు పెంపు, గృహ జ్యోతి పథకం నుండి 200 యూనిట్ల ఉచిత సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గుడులేని నిరుపేద లకు ఇందిరమ్మ ఇండ్లు, రికార్డ్ స్థాయి లో ఉద్యోగ భర్తీ లు, రాజీవ్ యువ వికాసం తో నిరుద్యోగ యువత కు స్వయం ఉపాధి, 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వరి సాగుకు క్వింటా కు 500 రూపాయలు బోనస్, బీసీ రిజర్వేషన్, ఎస్సి వర్గీకరణ, ఇలా మన ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి ప్రజలకు భలం గా వివరిస్తు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,కార్యకర్తలు, నాయకులు అందరు హాజరు అయ్యి ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలి అని అన్నారు.

# ఆటో ను ఢీ కొట్టిన బస్సు

## ఇద్దరికీ తీవ్ర గాయాలు

ఏటూరునాగారం రూరల్,మే 02, ప్రభాత వార్త :

ఏదురెదురుగా వస్తున్న బస్సు,అటో ప్రమాదవ శాత్తు ఢీ కొట్టుకొవడంతో రోడ్డు ప్రమాదం నెలకొని అటోలో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన ఏటూరునాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామ సమీపంలో చోటు చేసుకుంది.



స్థానికుల కథనం మేరకు ఏటూరునాగారం నుండి హన్మకొండ కు వెలుతున్న ఆర్టీసీ బస్సు, మెట్టుపల్లి గ్రామం నుండి వాజేడు గ్రామంకు వెలుతున్న అటో చిన్నబోయిన పల్లి వే బ్రిడ్జి సమీప జాతీయ రహదారి పై ముందు వెలుతున్న ఇసుక లారీని దాటించ బోయి ప్రమాదవ శాత్తు ఒకదానిని మరోకటి ఢీ కొట్టుకున్నాయి. ఈ రోడ్డు ప్రమాదంలో అటోలో ప్రయాణిస్తున్ని ఇల్లందుకు చెందిన ప్రశాంత్(35) అనే వ్యక్తీ కి కాలు విరగగా, వాజేడు గ్రామానికి చెందిన వెంకటాలక్ష్మి ్మ(13) అనే అమ్మాయికి స్వల్ప గాయాలైయ్యాయి. కాగా గాయాలపాలైన భాదితులను చికిత్స నిమిత్తం స్థానికులు అంబులెన్స్ ద్వారా ఏటూరునాగారం సామాజికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# స్నేహితుల కలయిక

భీమదేవరపల్లి మే 2 ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో విద్యను అభ్యసించిన స్నేహితులు కలుసుకున్నారు. శుక్రవారం రోజున ముల్కనూర్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో 1986 87 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసిన స్నేహితులు నాలుగు వసంతాల తర్వాత స్నేహపూర్వకంగా కలుసుకొని పాఠశాల రోజులు గుర్తు చేసుకున్నారు. అనంతరం మృతి చెందిన స్నేహితులకు గురువులకు నివాళులర్పించి మోనం పాటించారు. ఈ కార్యక్రమంలో గంజి రాజమోళి సుల్లేటి సదాలక్షి ్మ మారేపల్లి అనిత అలిగిరెడ్డి సదాశివరెడ్డి గుడి కందుల ప్రభాకర్ గిరబోయిన కొమురయ్య చిదురాలశ్రీనివాస్ మాడుగుల శ్రీనివాస్ ఆరకాల విక్రమ్ తదితర లు పాల్గొన్నారు.

# వసంత శ్రీనివాస్‌కి సన్మానం చేసిన సూర్య

మంగపేట మే2, ప్రభాతవార్త



రవాణా శాఖ డైరెక్టర్ గా నియమితులై మంగపేట మండలానికి మొదటి సారిగా విచ్చేసిన సందర్భంగా వసంత శ్రీనివాస్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య, మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ ఈ కార్యక్రమంలో జిల్లా, బ్లాక్, మండల,గ్రామ నాయకులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు వ్యాదులు సోక కుండా వ్యాక్సీన్ చేయిం చండి,,,,!!

## వేసవిలో గుంటల్లో నీళ్ళు, వేడిగడ్డిమేస్తెనె రోగాలు

## సాయంత్రం ఇళ్లకు రాగానే పశువులను పరశీలించాలే,,

## పశువైద్యుల సూచనలు పాటించాలే,

తాడ్వాయి ప్రభాతవార్త మే 02

పశువులు వ్యాదుల బారినపడకుండా జాగ్రత్త పడాలని పశువైద్యులు అన్నారు .పశువైద్యులు డాక్టర్ రాజశేర్ ఆద్యర్యంలొ పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈసందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతు. మండలంలోని దామెరవాయి, బెస్తగుంపు, కాటాపురం శివారు గుంపులొ పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. మానవాలికి దోహదపడే పశువు సంపదను చాలాజాగ్రత్తగా కాపాడుకోవాలని రైతులకు సూచించారు. వర్షాకాలం ఇంకా నెలరోజులే ఉన్నందున ఈవేసవిలొ పశువులు మేతకు వెల్లిన సమయంలొ దాహంవేసి పొలాల్లొని గుంటల్లొ ఎండకు మసలిన నీటిని తాగుతాయని, దీనివలన దొమ్మలు సోకి పశువు కు వ్యాది ప్రబలే అవకాశాలు ఉన్నాయన్నారు. రైతులుబోజనం చేసినిద్రపోయిన సమయంలొ రాత్రి (దొమ్మలు) గుండె జబ్బులు వచ్చిరైతులు తెల్సు కునె లోపలె వైద్యం అందక మృతిచెందె అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అందుచేత పశువులు మేత మేసి సాయంత్రం ఇళ్లకు రాగానే పశువులను పరశిలించితె బాగుంటుందన్నారు. ఎండలకు వేడెక్కిన పచ్చిగడిని మేస్తెకూడ వ్యాదులు ప్రబలుతాయన్నారు. మే నెల కాపాడితె వ్యాదుల బారినుంచి కాపాడినట్లే అన్నారు. ఆవులు,గేదెలు, దూడలు, దుక్కిటెద్దులు పొడుసుకుని గాయపడినా, అనుకోకుండా శరీరంపై పుండ్లు ఏర్పిడినా తెలుసుకుని వెంటనె పశువువైద్యుని సంప్రదించి వైద్యం చేయించాలని సూచించారు. అప్పుడు పశువులకు ఎలాంటి గాయాలు అయినా తగ్గిపోతాయన్నారు. తాడ్వాయి,ఇందిరానగర్, నర్సింగా పురం, కామారం గ్రామాలు అయితె తాడ్వాయిలోని పశువుల ఆసుపత్రి దగ్గరలొ ఉన్నందున సంప్రదించవచ్చును. అదేకాటాపురంలొ అయితె వైద్యులు అందుబాటులొకి వచ్చేలోగా ఆలస్యం కావచ్చును. అందుచేత గోపాలమిత్రను సంప్రదిస్తె తొందరలొ వైద్యంచేస్తారని సూచించారు.

# గంజాయి రవాణా చేస్తున్న మహిళ అరెస్ట్

**-కేసు నమోదు చేసిన పోలీసులు**

*నల్లబెల్లి, మే 2, ప్రభాతవార్త*

అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ ఓ మహిళ పోలీసులకు పట్టుబడిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై వి.గోవర్ధన్ కథనం ప్రకారం మండల కేంద్రంలోని శుక్రవారం బస్టాండ్ కూడలిలో పోలీసు బృందంతో వాహన తనిఖీలు చేస్తున్న తరుణంలో ములుగు జిల్లా ములుగు మండలం సోమ్లా తండాకు చెందిన తులసి బాయ్ అనే మహిళ పోలీసు సిబ్బందిని చూసి పారిపోతుండగా పోలీసులు అనుమానంతో



ఆమెను పట్టుకొని విచారించగా తమకున్న వ్యవసాయాన్ని చేయడం వల్ల వచ్చే ఆదాయం సరిపోక ఒడిస్సా రాష్ట్రం నుండి తరుచుగా గంజాయిని కొనుగోలు చేసి అక్రమంగా తెలుగు రాష్ట్రాలకు తరలించడంతోపాటు ములుగు జిల్లా,వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో విక్రయించే దానిని అని ఆమె పేర్కొన్నారు. ఈ క్రమంలో నల్లబెల్లి బస్టాండ్ వద్ద మొగిలిచర్ల గ్రామానికి వెళ్లేందుకు బస్సు కోసం ఎదురుచూస్తున్నట్లు ఆమె తెలిపింది. నిందితురాలు వద్ద 15వేల రూపాయల విలువచేసే గంజాయిని పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గోవర్ధన్ తెలియజేశారు.స్థానిక రెవెన్యూ అధికారుల సమక్షంలో నిందితురాలను అరెస్టు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలియజేశారు.నిందితురాలను చాకచక్యంగా పట్టుకున్న వారిలో పోలీస్ సిబ్బంది వేణు, రేవంత్, స్వర్ణలతలు ఉన్నట్లు సిబ్బందిని ఎస్సై గోవర్ధన్ అభినందించారు.




## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

*నెక్కొండ, మే 2, ప్రభాతవార్త*



మండలంలోని అప్పలరావుపేట గ్రామానికి చెందిన రాపోలు లక్ష్మణ్ తల్లి సారమ్మ, ఎలికట్టె కొమురమ్మ అనారోగ్యంతో మృతిచెందగా పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్‌రెడ్డి, నాయకులు ఈదునూరి ప్రభాకర్, అప్పలరావుపేట మాజీ ఉపసర్పంచ్ ఊడుగుల అశోక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, శ్రీకాంత పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*నల్లబెల్లి, మే 2, ప్రభాతవార్త*



మండలంలోని నాగరాజుపల్లి గ్రామానికి చెందిన అంబాల రమేష్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా ఆ బాధితున్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి శుక్రవారం పరామర్శించడంతో పాటు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరివెంట పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ఇస్తారి శేఖర్‌గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, పార్టీ నాయకులు ఉపేందర్‌రెడ్డి, ద్యాగల కృష్ణ, వెంకట్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం చేపట్టే కులగణను ఆహ్వానిస్తున్నాం

*నల్లబెల్లి, మే 2, ప్రభాతవార్త*

అన్ని బీసీ సంఘాల పోరాటం వివిధ పార్టీల మద్దతుతో దేశవ్యాప్తంగా బీసీ కుల జనగణను చేపట్టాలని డిమాండ్ చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఇటీవల బీసీ కుల జనగణనను చేపడుతామని ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో 60 శాతం పైబడి ఉన్న బీసీ కులాలకు సంక్షేమ పథకాలు రాజ్యాధికారం దక్కక పోవడం బాధాకరమని రాజ్యాంగంలో పేర్కొన్న సంక్షేమ పథకాలు, రాజ్యాధికారం బీసీలకు అందాలని డిమాండ్ చేస్తూ వివిధ పార్టీలు ఉద్యమం చేయడాన్ని గమనించిన ప్రధాని నరేంద్రమోడి కేంద్ర ప్రభుత్వం బీసీ కుల జన గణన చేపడుతామని ప్రకటన చేయడం అభినందనీయమని దీనికి రాజకీయాలకు అతీతంగా ఆహ్వానిస్తామని ఆయన పేర్కొన్నారు. కుల గణన ద్వారా స్పష్టమైన లెక్క తెలుతుందని దీంతో చట్ట సభల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు వారికి అనుగుణమైన చోటుదక్కుతుందని ఆయన గుర్తు చేశారు. ఈ బీసీ కుల జన గణన చేపట్టే ముందు కేంద్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఏర్పాటు చేసి రాజధాని ఢిల్లీలో స్పష్టమైన సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. త్వరలో బీసీ గణన కేంద్ర ప్రభుత్వం చేపట్టకపోయినట్లయితే భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వం ప్రజల నుండి వచ్చే వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జక్కుల రవి, కడియాల క్రాంతికుమార్, కోల లింగయ్య, బొడిగె సిద్దు, ముత్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాతల పక్షమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**-మార్కెట్ డైరెక్టర్ జ్యోతి**

*నల్లబెల్లి, మే 2, ప్రభాతవార్త*



అందరికి అన్నం పెట్టే అన్నదాతలకు అండగా ఉండి వారి పక్షమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ చెల్పూరి జ్యోతి పేర్కొన్నారు. మండలంలోని శుక్రవారం మేడపల్లి, రాంపూర్ నల్లబెల్లి, గోవిందాపూర్ గ్రామాలలో మదర్‌తెరిసా మహిళా సమాఖ్య ఏపీఎం సునీత అధ్యక్షతన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాతలు పండించిన పంట దళారీల పాలై గతంలో ఆర్థికంగా నష్టపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి మధ్య దళారీల వ్యవస్థకు చరమగీతం పాడేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఐకేపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని ఆమె గుర్తు చేశారు. రైతులు ప్రభుత్వ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ సునీత, ఏఈవోలు శ్రీకాంత్, మహేందర్, గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని మహేష్, పార్టీ జిల్లా నాయకుడు జిల్లా మునేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మాలోతు మోహన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బాబుసింగ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండి అశోక్, ఉపేందర్‌రెడ్డి, సంతప్‌రావు, లింగయ్య, రాజు, వెంకన్న, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పథకం కూలీల సంఖ్యను పెంచాలి

*దుగ్గొండి, మే 2, ప్రభాతవార్త*



జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం కూలీల సంఖ్యను పెంచాలని ఎంపిడివో డా. లెక్కల అరుందతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలికి పనులు కల్పించాలన్నారు. వలసలు నివారించి ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు కల్పించాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. తడిచెత్తా, పొడిచెత్త వర్మికంపోస్టు తయారు చేసుకొని రైతులు భూసారం పెంపుకోసం భూమిలో చల్లుకోవాలన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. ఎంపివో శ్రీధర్‌గౌడ్, స్వచ్ఛభారత్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు కొండాయిల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, సతీష్‌కుమార్, వైనాల రాజు, శివకుమార్, కవిత, ఎస్‌కే.యాస్మిన్, వాణి, రజిని, దిలీప్‌కుమార్, శిధర్, అశోక్‌రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసిన వారిని మదిలో ఉంచుకుంటాం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

*దుగ్గొండి, మే 2, ప్రభాతవార్త*



అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన వారిని ఎప్పుడు మరిచిపోరని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని బందంపల్లి గ్రామంలో శుక్రవారం పోరెడ్డి లక్ష్మారెడ్డి సుభద్ర పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసిన వారిని ప్రజలు ఎప్పుడు మదిలో ఉంచుకుంటారన్నారు. ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి ఎనలేని సేవలు అందించారన్నారు. భవిష్యత్‌లో ఆయన సేవలు చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామనంద్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బూంపెల్లి దేవేందర్‌రావు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు, యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, పురుషోత్తం, సురేష్, మాజీ సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, మార్కెట్ డైరెక్టర్ దంజ్యానాయక్, బ్లాక్ యూత్ అధ్యక్షుడు బొమ్మినేని భరత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, కొరె రాజేష్, సుమన్, స్వామి, బండారి ప్రకాష్, కూరతోట సురేష్, ఎర్రల్ల కమలాకర్, మహేష్ పాల్గొన్నారు.

## వ్యక్తిపై ఫోక్స్ కేసు నమోదు

*చెన్నారావుపేట, మే 2, ప్రభాతవార్త*

అత్యాచారానికి పాల్పడిన ఓ వ్యక్తిపై ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఉన్నాయి. కాలనీలో ఓ యువతి అమ్మమ్మ ఇంటివద్దే ఉంటూ చదువుకుంటు ఉన్నారు. ఈ క్రమంలో ఇదే కాలనీకి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పాడన్నారు. ప్రేమించి పెళ్లి చేసుకోవాల్సిన యువతిని కాదని మరోయువతిని పెళ్లి చేసుకున్నాడన్నారు. కాగా బాధిత యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# కాటారం వార్త

# ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎండలు, వడగాలులతో జరిగే ప్రమాదాలు పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, అకాల వర్షాలు వల్ల భూమి నుండి వేడి వస్తుందని, ఎండ తీవ్రత కూడా అధికంగా ఉంటున్నందున ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య సంరక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఎండబారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో ఇండ్ల నుండి బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావొద్దని అన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బ తగలడం, ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. వడదెబ్బకు గురైతే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని వైద్యాధి కారులను ఆదేశించారు. ఎండల్లో చిన్నారు లు, వయోవృద్ధులతో ప్రయాణం శ్రేయస్కరం కాదని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా, టోపీతో కవరు చేసుకోవాలని సన్నారు. తరచుగా మంచినీళ్ళ త్రాగాలని సూచించారు. వదులుగా ఉన్న కాటన్ దుస్తువులు ధరించాలని తెలిపారు. ఎండ అధికంగా ఉన్న సమయాల్లో ప్రయాణాలు వాయిదా వేసుకోవాల తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా తరచుగా ఓ.ఆర్.ఎస్



ద్రావణం, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవడం వల్ల వడదెబ్బ బారిన పడకుండా ఉండటానికి అవకాశం ఉందని అన్నారు. ఎండలు వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను ప్రజలు గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. నిల్వ ఉన్న ఆహారం, వేపుళ్ళ, ఆరు బయట ఆహార పదార్థాలుకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## డిపిఓగా అదనపు బాధ్యతలు చేపట్టిన వీరభద్రయ్య

మహాముత్తారం, మే 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన వీరభద్రయ్యను కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అశోక్, రవీందర్, ఎండి ఖాజా, రాష్ట్ర ఆర్గనైజర్ పుల్యాల రాజు, జిల్లా నాయకులు, మహాముత్తారం మండల కమిటీ సభ్యులు కాంతాల శ్రీనివాస రెడ్డి, పుల్యాల సాగర్, పుల్యాల రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత ఆక్రందన

**-గాలి వాన భీభత్సం..**

**-చిన్నభిన్నమైన బీద బతుకులు**

మహాముత్తారం, మే 2, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో గురువారం రాత్రి గాలి వానతో అన్నదాతలు ఆందోళన చెందారు. ధాన్యం ఆరబెట్టుకుంటే తడిసి ముద్దయ్యింది. దీంతో రైతన్న కుదేలయ్యాడు. గాలి వానతో ఇల్లు నేలమట్టమయ్యాయి. అటవీ గ్రామాల్లో విద్యుత్ స్థంభాలు నెలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సిబ్బంది మరమత్తు చర్యలు చేపట్టారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం తడిసిన వరి ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తుందని ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులకు భరోసా కల్పిస్తున్నారు. ఎన్నడు లేని విధంగా ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఒక్కసారిగా మండలం మొత్తం చిన్నభిన్నమై పోయింది. మామిడి రైతులు తోటల వద్ద మామిడికాయలు రాలిపోయాయి. దీంతో లక్షల మేర నష్టం వాటిల్లినట్లు తెలుపుతున్నారు. అదేవిధంగా కోతకు వచ్చిన వరి పంట పొలాల్లో వరి నేలకొరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆయా గ్రామాల్లో గాలి వాన భీభత్సంతో ఇల్లు నేలమట్టం కావడంతో నిలువ నీడలేక తలదాచుకునే చోటు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇండ్లు కూలిన పోయిన వారికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించాలని పలువురు కోరుతున్నారు.

## ఆగమ్మ కుటుంబానికి చేయూత

గణపురం మే 02 ప్రభాతవార్త

మండల కేంద్రంలో అంగడి బజార్ ఎస్సీ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బొట్ల ఆగమ్మ కుటుంబ సభ్యులైన బొట్ల సతీష్ బొట్ల సుధాకర్‌బొట్ల అనసూయ లకు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇంజపెల్లి రవికుమార్ మల్యాల రవి రొంటాల నరేష్ గద్దం సంతోష్ పోతుగల శంకర్ లు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

మహదేవపూర్(కాటారం), మే 2, ప్రభాతవార్త



శుక్రవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మహదేవపూర్, మల్హర్ మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో కొనుగోలుకు సంబంధించి ముఖాముఖి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లను ట్యాబ్ ఎంట్రీలను తక్షణమే పూర్తి చేయాలని, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలు వస్తున్నాయని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువ లేకుండా తక్షణమే కేటాయించిన బిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు గురిచేద్దని ఆయన సూచించారు. అకాల వర్షాలు వస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని ఆయన తెలిపారు. కొనుగోలు జరిగిన తదుపరి రైతులకు బాధ్యత లేదని కొనుగోలు కేంద్రాలు ఇన్ చార్జీలు పూర్తి బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. డిఎస్ఓ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి కన్నెర్ర

**-మండలంలో గాలి వాన భీభత్సం**

**-నేల రాలిన మామిడి కాయలు, వరి పొలాలు**

**-ఆందోళన చెందుతున్న అన్నదాతలు**

కాటారం, మే 2, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి ప్రకృతి రూపంలో అకాల వర్షంతో చిందరవందర చేసి పోయింది. దీంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన పంటతో చేసిన అప్పులు తీరుద్దామనుకున్న రైతన్న ఆశలు గాలి వాన భీభ్సతంట. అడిఆశలు అయ్యాయి. వరి పొలాల్లో వరి పంట నెలకొరిగి పోయింది. మామిడి రైతులు చేతికి అందివచ్చిన కాయలు నేలరాలి పోయి లక్షల మేర నష్టం మిగిల్చింది. ఒక్కసారిగా గాలి వాన భీభత్సంతో అతలకుతలం అయిపోయింది. పలువురి నిరుపేదల ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులయ్యారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయ్యింది. దుకాణాల ముందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులు ధ్వంసం అయ్యాయి. అంతేగాకుండా ఎక్కడికక్కడ చెట్లు నేలమట్టమై విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లింది. అప్రమత్తమైన విద్యుత్ అధికారులు, సిబ్బంది చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. అంకుషాపూర్ గ్రామంలో మిర్జా షఫీ బేగ్ అనే నిరుపేద రైతుకు చెందిన మామిడి తోటలో మామిడి కాయలు పెద్ద ఎత్తున నేలరాలి పోయాయి. దీంతో సుమారు రూ.2లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు బోరున విలపిస్తు తెలిపాడు. ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలాని బాధిత రైతు వేడుకుంటున్నాడు.

# లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అధికారులను ఆదేశించారు.శుక్రవారం క్యాంప్ కార్యాలయం నుండి స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ, మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల విచారణ ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు.



లబ్ధిదారుల ఎంపికలో నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన కుటుంబాలకు న్యాయం జరగేలా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా మరియు సమగ్రంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా నిజంగా అవసరమైన ఇండ్లు లేని పేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిలో అర్హులైన దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి, వారిని ఎంపిక చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకూడదని, సాంకేతిక పరిజ్ఞానంతో విచారణ చేయడం జరుగుతుందని, ఏదేని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తక్షణమే నిర్మాణం చేపట్టేలా అవగాహన కల్పించాలని అన్నారు. విడతల వారిగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ విచారణ ప్రత్యేక అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడోత్సవాలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ కడియం కావ్య , కూడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి ,గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్

ప్రభాతవార్త సుబేదారి:

గురువారం రోజు సాయంకాలం మే డే సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జేఎన్ఎస్ బాల్ బ్యాట్మెంటన్ గ్రౌండ్స్ లో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడోత్సవాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి యంగ్ స్టార్ హన్మకొండ, చల్లగరిగే ,నర్సంపేట, హనుమకొండ వెట్రన్స్, ఎల్ల స్వామి ఫైవ్స్, హనుమకొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ టీమ్స్ పాల్గొన్నాయి . ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి వరంగల్ ఎంపీ కడియం కావ్య ముఖ్యఅతిథిగా పాల్గొని బాల్ బ్యాట్మెంటన్ క్రీడకు పూర్వ వైభవం తీసుకురావడానికి తన వంతు సాయం చేస్తానని బాల్ బ్యాట్మెంటన్ గ్రౌండ్ కి అదనపు ఫ్లడ్ లైట్స్ సౌకర్యాన్ని కల్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అజిజ్ ఖాన్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసికంగా శారీరకంగా సమతుల్యాన్ని కలిగి ఉంటారని ఈ బాల్ బ్యాట్మెంటన్ క్రీడకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో సెక్రెటరీ వీరన్న చేసిన సేవలు మరువలేనివి అన్నారు ఈ కార్యక్రమంలో కూడా



చైర్మన్ వెంకటరామిరెడ్డి ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కైలాష్ యాదవ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ , స్టేట్ జాయింట్ సెక్రెటరీ రవీందర్ కుమార్ సెక్రెటరీ వీరన్న స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రడం అనిత, ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, సీనియర్ క్రీడాకారులు రవీందర్రావు , రవీంద్ర చారి, హనుమకొండ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి సెక్రెటరీ శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్ యాదగిరి రమేష్ తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా, హనుమకొండ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యతలు క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని ఒక టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించారు




# పదిలో రామన్ స్కూల్స్ విద్యార్థుల ప్రభంజనం

ప్రభాతవార్త హన్మకొండ ( విద్యా విభాగం) మే 2



:నిన్న విడుదలైన పదవ తరగతి ఫలితాలలో, రామన్ విద్యార్థులు 100శాతం ఫలితాలను సాధించారు. అందులో చిట్టి మోహిత్ రెడ్డి 571 మార్కులు, రేణుకుంట్ల విఘ్నేష్ కుమార్ 570మార్కులు, బొడ్డు సూర్యవైష్ణవి 564 మార్కులు, వనం అంజన్ ప్రసాద్ 563, గంటా లాస్యరెడ్డి 563, జక్కు విశ్వక్సేన్ గౌడ్ 561 మార్కులను సాధించారు. కాగా, 550 కి పైగా 16 మంది, మార్కులు సాధించారు. మొత్తంగా 72 శాతం మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. పాఠశాల కరెస్పాండెంటు రాజేష్ కుమార్ మరియు డైరెక్టర్ పురుషోత్తంలు ఈ సందర్భంగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో అభినందించారు. ఈ సమావేశంలో మడికొండ రెసిడెన్సియల్ ప్రిన్సిపాల్ శ్రీమతి స్రవంతి మరియు హన్మకొండ డే స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి రజిత, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ చంద్రప్రకాశ్ కూడా విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.

# వివిధ దేశాల సుందరీమణుల వరంగల్ సందర్శనకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి

ప్రభాతవార్త సుబేదారి:

ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈనెల 14వ తేదీన వరంగల్ పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హైదరాబాద్ లో నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొంటున్న వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు ఈ నెల 14వ తేదీన వరంగల్ సందర్శన నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఇతర అధికారులతో సందర్శన ఏర్పాట్లు, భద్రత, పర్యటన ప్రాంతాల వద్ద ఏర్పాట్లు, తదితర అంశాలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. . చారిత్రక వేయి స్థంభాల




దేవాలయం సందర్శన అనంతరం ఫోర్ట్ వరంగల్ ను సందర్శిస్తారని పేర్కొన్నారు. ఆ తదుపరి హరిత కాకతీయ కు చేరుకుని డిన్నర్ అనంతరం హైదరాబాద్ కు బయలుదేరుతారని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఈస్ట్ జోన్ డీసీపి అంకిత్ కుమార్, ఏఎస్పీ మనన్ భట్, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, పర్యాటకశాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో ఆదర్శ పాఠశాల జయకేతనం

ప్రభాత వార్త హనుమకొండ విద్యా విభాగం మే 2 :



నిన్నటి రోజున విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో స్థానిక ఎక్సైజ్ కాలనీ లోని ఆదర్శ పాఠశాల ఉత్తమ ఫలితాలను సాధించింది. అందులో హాజరైన మొత్తం 52 మంది విద్యార్థుల్లో64!! విద్యార్థులు అనగా 33 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని పాఠశాల డైరెక్టర్లు యు.శివ నాగేశ్వరరావు, టి. నరసింహారావు, ఎం శ్రీపాల్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ నవిత రాణి తెలిపారు. స్కూల్ టాపర్ గా 573 మార్కుల తో కుమారి పి. ఆరాధ్య మరియు రెండవ స్థానంలో 570 మార్కులతో జి. రిషీత రెడ్డి మరియు ఎం. శ్రీతేజ నిలిచారు. వీరిని పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ అభినందించారు

# హమాలీ కార్మికుల సేవలు అనిర్వచనీయం

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

మే 2, ప్రభాతవార్త హనుమకొండ టౌన్

:ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కార్మిక మాసోత్సవాల్లో భాగంగా మే 2వ తేదీ శుక్రవారం బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కాకతీయ హమాలీ సంఘం కార్మికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... వస్తువుల సరఫరాలో హమాలీ కార్మికులు కీలక భూమిక పోషిస్తారు...హమాలీల శారీరక శ్రమతోనే ప్రజలందరికీ వస్తువులు అందుతున్నాయని వివరించారు.హమాలీల శ్రమ తగ్గ వేతనాలు అందడం లేదని, హమాలీలు అసంఘటితమై ఉన్నారని అన్నారు.. వారు సంఘటితం అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు.హమాలీలను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకొచ్చి, ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ లు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు.హమాలీ అడ్డాల వద్ద మున్సిపల్ అధికారులు



కనీస వసతులు కల్పించాలని కోరారు.హమాలీల కు వ్యాపార సంస్థల యాజమాన్యాలు కూలీ తక్కువ ఇస్తూ... ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇంకా పలు సమస్యలను వినయ్ భాస్కర్ దృష్టికి తీసుకొచ్చారు...హమాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమ అనంతరం కాకతీయ హమాలీ సంఘం సభ్యులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాకతీయ హమాలీ సంఘం అధ్యక్షులు లింగన్న, ఉపాధ్యక్షులు సిహెచ్ కుమార్, ఎల్ కుమార్, జి సదయ్య, ఆర్ శ్రీను, సభ్యులు ఎన్ శంకర్, ఎన్ రాజేష్, వీ రవి, దామెర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పద్మశాలి మండల కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం.

శాయంపేట, మే 2, (ప్రభాతవార్త)



పద్మశాలి మండల కమిటీ ఎన్నిక ఇటీవల జరగడంతో ప్రమాణ స్వీకరోత్సవాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్ వి కే ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో పాటు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ హాజరై నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు.ముందుగా పద్మశాలి సంఘ మండల అధ్యక్షుడు సామల మధుసూదన్ చే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులకు సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని, రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పద్మశాలీల సంక్షేమానికి పెద్ద వేస్తోందని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో భాగంగా తెలంగాణ కోసం జరిగిన తొలి మలిదశ పోరాటాల్లో పద్మశాలి కుటుంబ సభ్యులు కీలక పాత్ర పోషించడం తోపాటు త్యాగాలు చేశారన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగం మహోన్నతమైనదని, కొండ లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని



కొనియాడారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాపోలు వీర మోహన్ అధ్యక్షులు చేనేత ఐక్యవేదిక హైదరాబాద్, కొండ పద్మ అధ్యక్షులు టిఆర్ పిఎస్ మహిళా విభాగం, ఈగ మల్లేశం అఖిలభారత పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు, బూర మల్లేశం టిఆర్ పిఎస్ గౌరవ అధ్యక్షులు, వేముల బాలరాజు, అప్పం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి బింగి నవీన్, కార్యాలయ కార్యదర్శి గంజి శ్రీనివాస్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు చందా మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల వెంకన్న, మచ్చ సుధాకర్ రావు, ముఖ్య సలహాదారు, కార్మిక మినిమం వేజెస్ అడ్వైజరి కమిటీ మెంబర్ బాసని చంద్రప్రకాష్, అసోసియేటెడ్ అధ్యక్షులు శివశంకర్, యువజన విభాగ అధ్యక్షులు గంధమల రాజు, జిహెచ్ఎంసి కన్వీనర్ కాశి కంటి మల్లేశం, రాష్ట్ర నాయకులు బాల్నే సర్వేషం, గడ్డం కేశవమూర్తి, మండల గౌరవ అధ్యక్షులు వావిలాల వేణుగోపాల ప్రసాద్, ఉపాధ్యక్షులు బాసర చంద్రమోళి, గుర్రం అశోక్, సహాయ కార్యదర్శి బాసని సదాశివుడు, వెంకటపతి, రాజు, లక్ష్మీ మ్రనారాయణ, చంద్ర మోళి, బూర ఈశ్వరయ్య, పల్నాటి జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించండి

**మంత్రి సీతక్కకు మెమొరాండం అందజేసిన ములుగు జిల్లా ఉద్యోగుల జేపీసీ సభ్యులు**

ములుగు, మే 2, ప్రభాతవార్త : టీ జి ఈ జాక్ ఉద్యమ కార్యాచరణలో భాగంగా, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 57 సమస్యల పరిష్కారానికి, ప్రజా ప్రతినిధులకు మెమొరాండం సమర్పించడం లో భాగంగా నేడు ములుగు జిల్లా కేంద్రంలో ములుగు శాసనసభ్యులు మరియు పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ శ్రీమతి దనసరి అనసూయ సీతక్క కి ఉద్యోగుల, గజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల మరియు పెన్షనర్ల, వర్కర్స్ సమస్యల పై మెమోరాండం సమర్పించడం జరిగింది. ఉద్యోగుల పెండింగ్ బిల్స్, పెండింగ్ 5 డిఎ లు, పి ఆర్ సి, హెల్త్ కార్డులు, సిపిఎస్ రద్దు, పెన్షనర్ల బకాయిలు, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యూలరైజ్ మొదలగు 57 సమస్యలను టీ జి ఈ జాక్ చైర్మన్ పోలు రాజు మరియు జేపీసీ సభ్యులు మంత్రి కి క్షుణ్ణంగా వివరించి ఈ సమస్యలను ప్రభుత్వం



దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి గారితో చర్చించి అన్ని రకాల ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని వారికి విన్నవించడం జరిగింది. ముఖ్యంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను ప్రవేశపెట్టాలని మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా హామీలను నిలబెట్టుకోవాలని వారినీ కోరడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేస్తాననీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టి జి ఈ జాక్ లో ఉన్నటువంటి 25 సంఘాల ప్రతినిధులు మరియు కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలోశ్రీ పోలు రాజు, టిజిఇజేపేసీ చైర్మన్ మరియు పి ఆర్ టి యు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కోకిల శ్రీరంగం ఎస్ ముకుంద రెడ్డి, , జి ఆదిరెడ్డి, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు అన్నవరం రవికాంత్, సిపిఎస్ అసోసియేషన్ అధ్యక్షులు, మహమ్మద్ మక్బుల్ పాషా, తెలంగాణ మైనారిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు, బి. అప్పలనాయుడు, టీజీవో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ, గుగులోతు రమేష్ ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల అధ్యక్షులు, ఎనగందుల సునీత అంగన్వాడి టీచర్ల సంఘం అధ్యక్షురాలు, రేగా నరేంద్ర కుమార్, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, పిట్టల రవి, పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు, మేడి చైతన్య టీఎన్జీవోస్ ప్రధాన కార్యదర్శి, ఇ.సదయ్య, ఇంజనీర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, సిహెచ్ భాస్కర్ రెడ్డి, సమగ్ర శిక్షా ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు, ఎం. మధు, పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి,, ఈ ఓదెమ్మ, వసతి గృహ అధికారుల కార్యవర్గ సభ్యులు, వి ఉదయ్ కుమార్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ, పి చంద్రశేఖర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టిఎన్జీవోస్, పి. శ్రీవాణి, జాయింట్ సెక్రెటరీ , ఎం. పరం సింగ్ పబ్లిసిటీ సెక్రటరీ, టి దిలీప్ కుమార్ కార్యవర్గ సభ్యులు టిఎన్జీవోస్, గుణ తేజస్విని దేవి, జాయింట్ సెక్రెటరీ టీఎన్జీవోస్ మహిళా విభాగం, ఎం. రాజేందర్, లక్ష్మీ ్రకాంతమ్మ, ఎం.లత, ఏ. సుగుణ మొదలగు వారు ఉన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి

**అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి ఇష్టపడి చదవాలి**

**విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



ములుగు, మే 2, ప్రభాతవార్త : రాష్ట్రంలో విద్య వైద్యాన్ని అనుకున్న స్థాయిలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం నేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి వ్యక్తి అనుకున్న లక్ష్యాలను ఛేదించడానికి కష్టంతో ఇష్టపడి విద్యను అభసించాలని అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఇంటర్మీడియట్, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతో గిరిజన విద్యార్థుల అభినందన సభ ఐ టి డి పి ఓ చిత్ర మిశ్రా అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎనిమిదవ స్థానంలో నిలవడం సంతోషకరమైన విషయమైనప్పటికీ రానున్న పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని కోరారు. ఉన్నత చదువులు చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందినప్పటికీ గిరిజన ప్రాంతాలలో నిరక్షరాస్యత రూపొందించి అక్షరాస్యత పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. పట్టుదలతో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. రానున్న విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు సైతం తాము సాధించే విద్యను ఎంచుకోవాలని, ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా వారికి ప్రత్యేకంగా స్కాలర్షిప్ లు అందిస్తున్నామని వివరించారు. ఎంత చదివినా విద్యార్థిని విద్యార్థులు ఆత్మగౌరవం, ఇతరులను గౌరవించడం నేర్చుకోవాలని, ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యని అభ్యసించాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తప్ప దారి పట్టకుండా ప్రతి విద్యార్థి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యను అభ్యసించాలని, జిల్లాలో గిరిజన గిరిజన ప్రాంతాలలో విద్యను బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకునే ముందు పోతున్నామని తెలిపారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని దానికి నిదర్శనమే ప్రస్తుత మంత్రి సీతక్క డబుల్ పి హెచ్ డి చేయడం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని, తాను సైతం పేదరికం నుండే వచ్చి నేడు కలెక్టర్ గా కొనసాగుతున్నానని వివరించారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు. ముందుగా జిల్లాలోని తాడ్వాయి, జగ్గన్నపేట ఆశ్రమ జూనియర్ కళాశాలలో 22 మంది లెక్చరర్స్ కు గత మూడు సంవత్సరాల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న దృశ్య మంత్రి ప్రత్యేక చొరవ చూపి పెండింగ్ జీతాన్ని ఇప్పించినందుకు గాను కృతజ్ఞతగా మంత్రి సీతక్కను లెక్చర్లు సన్మానించారు. అనంతరం జిల్లాలోని ఆశ్రమ పాఠశాల హాస్టల్ లలో విద్యనభ్యసించి 541 మార్కులు పొంది టాపర్లుగా నిలిచిన 12 విద్యార్థిని విద్యార్థులకు మంత్రి శాలువాతో సన్మానించారు. ఐటీడీఏ పరిధిలో డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీమ్ లో భాగంగా దరఖాస్తు చేసుకున్న 9 మంది గిరిజన యువతకు డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చి లైట్ మోటార్ వెహికల్ లెర్నింగ్ లైసెన్స్ మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, డి డి పోచం, ఎస్ ఓ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, లెక్చర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## శ్రమ శక్తి అవార్డు గ్రహీతకు మంత్రి సీతక్క అభినందనలు



ములుగు, మే 2, ప్రభాతవార్త : శ్రమ శక్తి అవార్డు వచ్చిన సందర్భంగా ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన శానబోయిన అశోకుని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ( సీతక్క ) తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శానబోయిన అశోక్ స్వీట్లు పంపిణీ చేస్తూ మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరెంటు లేక నడవని బోరు మోటర్లు

**గ్రామాలలో నీటి ఎద్దడి ఎదుర్కొన్న ప్రజలు**

ములుగు, మే 2, ప్రభాతవార్త :



గత రెండు రోజులుగా ఈదురు గాలులు కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలోని పలు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సరఫరా లేని కారణంగా ఆయా గ్రామాల్లో త్రాగునీటినందించే బోర్ మోటర్లు నడవక ప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. రెండు రోజులుగా వివిధ మండలాల్లో వివాహ వేడుకలు జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సౌకర్యం లేక నీటి సమస్యను తీర్చేందుకు గాను డబ్బులు వెచ్చించి ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించుకుంటున్నారు. కరెంటు సరఫరా లో ఏర్పడ్డ అంతరాయంతో మోటర్లు నడవకపోవడంతో ప్రజలు తమ అవసరాల కోసం వినియోగించే నీళ్ల కోసం నానా అవస్థలు పడ్డారు.

## ఇల్లు కూలి నిరాశ్రయులైన పేదలు

**రెండు రోజులుగా కూలిన ఇళ్ళలోనే కాలం**

**వెళ్లదీస్తున్న పేదలు ప్రభుత్వం ఆదుకోవాలని వినతి**



వెంకటాపూర్ (రామప్ప), మే 2, ప్రభాతవార్త : రెండు రోజులుగా వీచిన ఈదురు గాలులు భారీ వర్షం కారణంగా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ ్రదేవి పేట గ్రామంలో పలు ఇండ్లు నేలమట్టమయ్యాయి. నిరుపేద బాధిత ప్రజలు గూడు లేక నిరాశ్రయులయి కాలం వెల్లదీస్తున్నారు. వివరాలలోకి వెళితే.., పాత లక్ష్మీ ్రదేవి పేట గ్రామంలోని ఎద్దు ప్రణీత, గుండ్ల మల్లేశ్వరి, కేతిరి అశోక్, బండ పద్మల, ఇండ్లు ఈదురు గాలుల కారణంగా పైకప్పులు లేచిపోయాయి. గ్రామానికి చెందిన నిరుపేదలు ఎద్దు ప్రణీత, గుండ్ల మల్లేశ్వరి, కేతిరి అశోకులు ఇల్లు కట్టుకునే స్థోమత లేక పరదాలు కట్టుకొని పైన రేకులేసుకుని తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అలాగే నిరుపేద దళిత కుటుంబానికి చెందిన బండ రాజయ్య పద్మలు పూరి గుడిసెను నిర్మించుకొని తమ పిల్లపాపలతో అదే ఇంట్లో నివసిస్తూ కూలినాలి చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఇండ్లు పైకప్పులు గాలికి కొట్టుకుపోయి కూలిపోయాయి. నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారులను సన్మానించిన మంత్రి సీతక్క

**పదవ తరగతి పరీక్షల్లో జిల్లా టాపర్ గా నిలిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు**

**రాష్ట్రస్థాయిలో ములుగు జిల్లాకు గుర్తింపు తీసుకురావాలి : మంత్రి సీతక్క**





*ములుగు, మే 2, (ప్రభాతవార్త) :*

ములుగు జిల్లాలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు జిల్లా టాపర్ లు గా నిలవడం పట్ల పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్రస్థాయిలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో విద్యార్థులు మొదటి ర్యాంకు సాధించడం, ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే టాపర్లుగా నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యార్థుల తో పాటు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డీఈవో జి. పానిని, ఏసీజీఈ (అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్) అప్పని జయదేవులతో పాటు పలువురు జిల్లా అధికారులను మంత్రి సీతక్క శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు, మండల విద్యాశాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులను అభినందించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలవడం జరిగింది. గోవిందరావుపేట మండలం చల్వాయి ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు 577 మార్కులతో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచి ప్రభుత్వ పాఠశాలల గౌరవాన్ని నిలబెట్టారు. అలాగే జిల్లాలోని వివిధ మండలాలలో మెజార్టీ విద్యార్థులు మండల టాపర్లుగా నిలవడం నూటికి నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల పలువురు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పర్యవేక్షణలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. పానిని ఆధ్వర్యంలో ఏసీజీఈ అప్పని జయదేవ్ పరీక్షలు విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. కలెక్టర్, డీఈఓ, ఏసీజీఈలు ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో సమన్వయంతో 10వ తరగతి చదివే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిపై శ్రద్ధ పెట్టి పరీక్షలకు సంబంధం చేయడంతో ఈ సంవత్సరం ములుగు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులే టాపర్లుగా నిలవడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ డీఈవో ఏ ఏసీజీఈ లను ప్రత్యేకంగా శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి.పానిని విధుల్లో చేరి మూడు సంవత్సరాలు దాటిన నేపథ్యంలో గతంలో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం ఇటీవల జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని మంత్రి సీతక్క కొనియాడారు. ఏ సి జి ఈ గా అప్పని జయదేవ్ విధుల్లో చేరినప్పటి నుండి నిబద్ధతతో పట్టుదలగా జిల్లాలో ఎలాంటి పరీక్షలైన ప్రశాంతంగా నిర్వహిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారుల కృషి ఫలితానికి ఇటీవల పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు రావడమే అందుకు నిదర్శనం అని చెప్పవచ్చు. ములుగు జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం కావడం, దళిత గిరిజనులు ఎక్కువ శాతం జిల్లాలో ఉండడంతో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఈ జిల్లా విద్యాశాఖ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగింది. విద్యా సంవత్సరం ప్రారంభంలో జరిగిన సమావేశంలో విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి బోధన చేయాలని మంచి ఫలితాలు సాధించి ములుగు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అందుకు తగ్గట్టుగానే జిల్లా కలెక్టర్ తో పాటు విద్యాశాఖ అధికారి జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న వివిధ విభాగాల అధికారుల సమిష్టి కృషితో ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగింది. జిల్లా విద్యాశాఖలు పనిచేస్తున్న అప్పని జయదేవ్ జిల్లా సైన్స్ అధికారిగా, ఏసీజీ గా విధులు నిర్వహిస్తూ విద్యాశాఖకు వెన్నెముకగా నిలుస్తున్నారు. ప్రస్తుతం జిల్లా విద్యాశాఖలో డిఇఓ తో పాటు, సెక్టోరియల్ అధికారులు మల్లారెడ్డి, ఆర్షం రాజు, సాంబయ్య, డిసిబి సెక్రెటరీ సూర్యనారాయణ, అసిస్టెంట్ సెక్రెటరీ విక్రమ్ లు సమన్వయంతో చేసే కృషి ఫలితంగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు జిల్లా శాఖ అధికారులు కొనియాడారు. ప్రస్తుతం ములుగు జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల మంత్రి సీతక్క అధికారులను అభినందించడంతోపాటు సంతోషం వ్యక్తం చేశారు. కాగా ములుగు జిల్లాలో ఎన్ఎంఎంఎస్ ( నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ) లో స్కాలర్షిప్ సాధించిన విద్యార్థులకు 9 నుండి 10 తరగతులు ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరం చదువుతున్నంత కాలం నెలకు రూపాయలు వెయ్యి చొప్పున సంవత్సరానికి 12000 నాలుగు సంవత్సరాలు కలిపి 48000 స్కాలర్షిప్ అందేలా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రోత్సాహంతో జయదేవ్ కృషి చేశారు. ఈ ఒక్క సంవత్సరమే సుమారు 20 మంది విద్యార్థులకు ఈ స్కాలర్షిప్ రావడం హర్షనీయం. ములుగు జిల్లా నుండి తెలంగాణ తెలంగాణ ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీతక్క జిల్లాలో విద్యపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఎప్పుడు జిల్లా స్థాయిలో సమావేశం జరిగిన కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారులను ప్రోత్సహిస్తూ మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని, రానున్న రోజుల్లో పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి సీతక్క కోరారు.

# విద్యుత్ పునరుద్ధరణ పనులను పరిశీలించిన సిఎండి వరుణ్ రెడ్డి



*వెంకటాపూర్ ( రామప్ప ), మే 2, (ప్రభాతవార్త) :*

గత రెండు రోజుల నుండి భారీ ఈదురుగాలులు, వర్షాల వలన భూపాలపల్లి సర్కిల్ పరిధిలో పలు చోట్ల దెబ్బతిన్న స్తంభాలు, తెగిపోయిన లైన్లను ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి నేరుగా రేగొండ, ఘనపూర్ (ములుగు), వెలుతుర్లపల్లి ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రాత్రంతా సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తూ విద్యుత్ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి విద్యుత్ సరఫరా అందించామన్నారు. మిగతా చోట్ల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఇప్పటి వరకు 351 స్థంబాలు నెలకొరిగినయని, సుమారుగా 55 లక్షల రూపాయల నష్టం జరిగిందని చెప్పారు. రేగొండ, ఘనపూర్ (ములుగు), వెలుతుర్లపల్లి ప్రాంతాలలో ఎక్కువగా నష్టం వాటిల్లిందని తెలిపారు. ఎప్పుడు భారీ ఈదురుగాలులు వర్షాలు సంభవించడం వలన ముందుగా నష్ట పోయేది విద్యుత్ శాఖ అని అన్నారు. సరఫరా మెటీరియల్ అందుబాటులో ఉంచుకున్నామని, ఎక్కడ ఇబ్బంది లేదని స్పష్టం చేశారు మెరుగైన సరఫరా అందించడానికి అహర్నిశలు సిబ్బంది నిబ్బదత్త పనిచేస్తున్నామని వివరించారు. ప్రజల సహకారంతో క్షేత్ర స్థాయిలో ఉండి పునరుద్ధరణ పనులు వేగవంతంగా అయ్యేలా శ్రమిస్తున్నామని, ఎక్కడ అంతరాయం ఏర్పడిన హుటాహుటిన సిబ్బంది చేరుకొని విద్యుత్ సరఫరా అందిస్తున్నామని స్పష్టం చేశారు. సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి గారు. సి. ఈ రాజు చౌహాన్, భూపాలపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ మల్సూర్ నాయక్, జి యం ఏ. సురేందర్, ములుగు డి.ఈ నాగేశ్వర్ రావు, భూపాలపల్లి డి ఈ పాపి రెడ్డి, ఎం ఆర్ టి కన్స్ట్రక్షన్ డి. ఈ సదానందం మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని మోదీ చిత్రపటానికి పాలభిషేకం చేసిన బీజేపీ నాయకులు

**కుల గణన అన్నీ వర్గాల ప్రజలకు న్యాయం**

**ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చ**

*ప్రభాతవార్త ఏటూరునాగారం, మే 2 ;*



ఏటూరునాగారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బిజెపిమండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో శుక్రవారం నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య హాజరై మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల ప్రజలకు న్యాయం జరగాలంటే కుల గణన తప్పనిసరి అని అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్ని రాష్ట్రాల్లో కొనసాగించాలని అమలు చేసిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కర్ల సంపత్, సీనియర్ నాయకులు ఎర్రల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు అటిక నాగేశ్వరరావు, దుర్గం దుర్గారావు, బూత్ అధ్యక్షులు అటిక కృష్ణ, చెన్న ప్రశాంత్, ఎర్రల్ల శ్రీకాంత్, బోద రాజు, సోషల్ మీడియా ఇన్చార్జ్ దుర్గం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**తడిసి ముద్దయిన వరి ధాన్యం, మక్కలు, వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి**

**నేలమట్టమైన వరి రాలిన మామిడి తోటలకు ప్రభుత్వం ఎకరానికి రైతుకు 50 వేలు సాయం అందించాలి**

**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**

*ములుగు, మే 2, (ప్రభాతవార్త) :*



ఇటీవల కురిసిన భారీ వర్షానికి ములుగు జిల్లాలో పలు మండలాలలో వెంకటాపురం, గోవిందరావుపేట, ములుగు, ప్రాంతాలలో వరి ధాన్యం, మక్కలు, మామిడి తోటలు దెబ్బతినడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించాలని మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని కోరారు. దేశానికి అన్నం పెట్టె రైతన్నకు ఇబ్బందులు తప్పడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం సరైన సమయంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో కల్లాల దగ్గర ఉన్న ధాన్యం అకాల వర్షాలతో తడిసి ముద్దయిందని రైతులు వాపోతున్నారని,. రైతులను పట్టించుకునే నాధుడే లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు చెయ్యాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాలి వానతో ఇండ్ల పైకప్పులు లేచిపోయి నిరాశ్రయులైన ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ములుగు జిల్లా కలెక్టర్ ముందు ఆందోళన చేపడతామని తెలిపారు.

# కన్నెర్ర చేసిన ప్రకృతి

**-జిల్లాలో గాలి దుమారం భీభత్సం**

**-నెలమట్టమైన భారీ వృక్షాలు**

**-తెగిపడ్డ విద్యుత్ వైర్లు**

**-విద్యుత్ శాఖకు తప్పని తిప్పలు**



**మహబూబాబాద్ బ్యూరో,మే2,ప్రభాతవార్త:**
జిల్లాలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో



గురువారం వీచిన గాలిబీభత్సం, భారీ వర్షానికి భారీ వృక్షాలు సైతం నెలమట్టమైయ్యాయి. అర్ధరాత్రి ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి విద్యుత్ అంతరాయం కలుగడంతో జిల్లా మొత్తం అందకారంలో మునిగిపోయింది. జిల్లాలోని మహబూబాబాద్ నుండి భద్రాచలం వైపు వేళ్లే జాతీయ రహదారిపై భారీ వృక్షాలు నెలకూలడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మహబూబాబాద్ శివారు అనంతారం, బంచరాయితీండా, చౌళ్లతండా, పెద్దతండా, బయ్యారం ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా జిల్లాలో పలు చోట్ల విద్యుత్ స్థంభాలు నెలకొరగడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో పాటు రాళ్లతో కూడిన వర్షం కురువడంతో చేతికొచ్చిన పంట నెలపాలైందని రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. మరోపక్క ఐకెపి సెంటర్లలో పోసిన ధాన్యం తడవడంతో రైతులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు. మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో మున్సిపల్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై రోడ్డుకు ఇరువైపుల రోడ్డుకు అడ్డంగా పడిఉన్న చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. అదేవిధంగా జిల్లా కేంద్రం నుండి బయ్యారం మండలం వరకు రోడ్డుకు ఇరువైపుల విరిగిపడి ఉన్న చెట్లను సంబందిత శాఖల అధికారులు తొలగించేలా కృషిచేశారు. అదేవిధంగా మండలంలోని మొట్లతండా గ్రామంలో పిడుగుపాటుకు రెండు గొర్రెలు మృతిచెందాయి. జిల్లాలో మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో మొత్తంగా 279విద్యుత్ స్థంభాలు విరిగిపోవడంతో 33-11కెవి ఫీడర్స్ సుమారుగా 90గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో జిల్లా సి.ఎం.డి ఆదేశాల మేరకు అప్రమతమైన మహబూబాబాద్ జిల్లా విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్ చొరవతో ఆయా గ్రామాలకు విద్యుత్‌ను వేగవంతంగా పునరుద్దరించారు. ఎండను సైతం లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో విద్యుత్ అంతరాయంపై చర్యలు తీసుకొని పునరుద్దరణ కార్యక్రమాన్ని కొనసాగించారు. విద్యుత్‌శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తమై విద్యుత్ మరామత్తు పనుల పునరుద్ధరణలో నిమగ్నమైయ్యారు. ఈ పనుల పునరుద్ధరణలో



డిఈ విజయ్, పెద్దిరాజం, సునితాదేవిలు పర్యవేక్షించంగా ఇంజనీరింగ్ సిబ్బంది, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పెనుగాలి బీభత్సవం

**-దెబ్బతిన్న వరిపంటలు... రైతుల ఆందోళన**

**చెన్నారావుపేట, మే 2, ప్రభాతవార్త**



చెన్నారావుపేట మండలంలో అర్ధరాత్రి పెనుగాలి బీభత్సవం సృష్టించడంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత రెండు మూడు రోజుల నుండి అకాల వర్షాలు వచ్చిపోతూనే ఉన్నాయి. ఈ క్రమంలో గురువారం పొద్దంతా ఎండ ప్రతాపం అధికంగానే ఉంది. అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా పెనుగాలులు వీచాయి. ఏం జరుగుతుందో అని తెలియక ముందే గాలివాన బీభత్సవం సృష్టించింది. దీంతో రహదారులపై చెట్లు విరిగిపోయాయి.

**-దాన్యాన్ని కాపాడుకునేందుకు రైతుల పాట్లు....**

కాగా మండలంలో ప్రస్తుతం వరికోత పనులు జోరుగా సాగుతున్నాయి. రైతులు వరి ధాన్యాన్ని కల్లాల్లో పోసి అమ్మేందుకు సిద్దంగా ఉంచారు. రాత్రికి రాత్రే గాలివాన రావడంతో ధాన్యాన్ని కాపాడేందుకు రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గాలి బీభత్సానికి పరదాలు ఎగిరిపోగా ధాన్యం తడిచిపోయింది. అంతేగాక కోయకుండా పొలంలేనే ఉండిపోయిన వరిపంట నేలకొరిగింది. ఇలా మాటిమాటికి ప్రకృతి ప్రకోపం చేయడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

## సబ్‌జైలును ఆకస్మిక తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి

**జనగామ టౌన్, మే 2 ప్రభాతవార్త :**




జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ శుక్రవారం జిల్లాకేంద్రంలోని సబ్‌జైలును ఆకస్మికంగా తనికి చేశారు. ఈసందర్భంగా జైలులోని వసతులు ఎలా ఉన్నాయి. భోజనం ఎలాఉంది. వారికి ఏమైనా హెల్త్ సమస్యలు ఉన్నాయా, డాక్టర్లు సందర్శించి చెకప్ చేస్తున్నారా, జైలు సిబ్బంది వలన ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని జైలులోని ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి ఒక్కరికి న్యాయవాది ఉన్నారా ములకత్‌లు ఉన్నాయా ఏమన్నా ఫిర్యాదులు ఉంటే చెప్పండి అని తెలిపారు. మీ కోసమే పిర్యాదుల బాక్స్ ఉందని, దానిలో లెటర్లు వేయండి అని సూచించారు. అదేవిధంగాబెయిల్ వచ్చి విడుదల కానివారు ఎవరైనా ఉన్నారా, వారి ఆర్థిక స్తోమత గురించి అడిగి తెలుసుకున్నారు. సబ్‌జైల్ సూపర్డెంట్‌కు బెయిల్ గ్రాంట్ అయి విడుదల కానీ ప్రతి ఒక్కరిని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే ఖైదీలకు చట్టాలపై అవగాహన, ఖైదీల హక్కుల గురించి పూర్తిగా వివరించారు. ఖైదీల హక్కుల గురించి తెలిసే విధంగా జైల్లో, జైలు బయట పోస్టర్లను అంటించాలని జైల్ సూపర్డెంట్‌కి సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్‌తోపాటు సబ్ జైల్ సూపర్డెంట్ కృష్ణకాంత్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# పక్కాగా నీట్ పరీక్ష నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
నీట్ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. శుక్రవారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈనెల 4వ తేదీన జరగబోయే నీట్-2025 పరీక్ష గురించి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొత్తం రెండుసెంటర్లు ఏబీవీ డిగ్రీ కాలేజ్, జనగామ, ఎంజెపిటి పెంబర్తి లలో నీట్-2025 పరీక్ష కేంద్రాల్లో జరుగుతుందని, ఏబీవీ డిగ్రీ కళాశాలలో 504మంది విద్యార్థులు 42మంది ఇన్విజిలేటర్స్, ఎంజెపి పెంబర్తిలో 78మంది విద్యార్థులకు గాను ఏడుగురు ఇన్విజిలేటర్స్ మొత్తం 49మంది నియమించినట్లు తెలిపారు. ఇన్విజిలేటర్స్ నిర్వహించాల్సిన విధులపై రేపు అవగాహనను సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ లు వారి వారి పరీక్షా కేంద్రాలలో కల్పించి ఐడీకార్డ్స్‌ను



అందజేయాలన్నారు. మిగతా ప్రవేశ పరీక్షలకు భిన్నంగా వుండే ఈ పరీక్షను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సి ఉంటుదన్నారు. సెంటర్ లోనికి ఏ విధమైన డిజిటల్, ఎలెక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్, వాచ్, వివిధ ఆభరణాలు, కర్చీఫ్ కూడా అనుమతించవద్దని, అభ్యర్థులు బంగారు ఆభరణాలు, విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. పరీక్ష సమయం మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అని, మధ్యాహ్నం 1.30 గంటలలోపు వచ్చిన వారిని మాత్రమే సెంటర్‌లోనికి అనుమతిస్తారన్నారు. ఉదయం 10గంటల నుండి ప్రిస్కింగ్, వెరిఫికేషన్ మొదలౌతుందని అడ్మిట్ కార్డు, ఐడీకార్డు లేనిదే సెంటర్‌లోనికి ప్రవేశం లేదన్నారు. మధ్యాహ్నం 1.30లోగా బయోమెట్రిక్, ప్రిస్కింగ్, వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. పరీక్షాకేంద్రం పూర్తి స్థాయిలో సీసీ కెమెరాల నిఘా లో ఉంటుందని, ఎన్‌టీఏ ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుందన్నారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ మూడు దశలుగా సెక్యూరిటీ ఉంటుందని, ఎన్‌టీఏ అబ్జర్వర్‌లతో పాటుగా జిల్లా అబ్జర్వర్స్, పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండి పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తారన్నారు. జిల్లా అబ్జర్వర్ గౌసియాబేగం, సిటీ కోఆర్డినేటర్ నర్సయ్య, రెండుసెంటర్‌ల చీఫ్ సూపరింటెండెంట్‌లు రవీందర్ నాయక్ (ఏబీవీ) అనిత (ఎంజెపిటీ) ఇన్విజిలేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నుండి కాళేశ్వరంకు బస్సు సౌకర్యం కల్పించాలి

**-మంత్రి శ్రీధర్‌బాబుకు**

**విన్నవించిన ఎలుబాక సుజాత**

**కాటారం, మే 2, ప్రభాతవార్త**
కరీంనగర్ టు కాళేశ్వరం టిఎస్ఆర్టీసీ బస్సుల సౌకర్యం కోసం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకి మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత విన్నవించినట్లు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్ నుండి కాళేశ్వరం వెళ్లే ప్రయాణీకులు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. కరీంనగర్ నుండి గంగారం వరకు పాఠశాల ఉపాధ్యాయినీలు మరియు కాళేశ్వర దర్శన యాత్రికులకు చాలా ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. కరీంనగర్ నుండి కాళేశ్వరంకు ఆర్టీసీ బస్సులు లేకపోవడం వలన కాళేశ్వరం దర్శనార్థం భక్తులు కాళేశ్వరం చేరుకోవాలంటే కరీంనగర్ నుండి మంథని మరియు మంథని నుండి కాటారంలో కాటారం నుండి



కాళేశ్వరం వెళ్లాల్సి వస్తుందన్నారు. తిరిగి వెళ్లడానికి రాత్రి వేళల్లో కాటారం కూడలిలో బస్సుల కోసం కరీంనగర్ వెళ్లే భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారని మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబును అభ్యర్థించినట్లు తెలిపారు. మంత్రివర్యులు శ్రీధర్‌బాబు స్పందించి తప్పకుండా బస్సు సౌకర్యం కల్పిస్తామని మాట ఇచ్చి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడి తప్పకుండా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సన్మానం

**స్ఫూర్తి కార్యక్రమం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం టాపర్లకు దావత్ ఏర్పాటు చేసి వారితో భోజనం చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



*వరంగల్ కలెక్టరేట్ మే 2 ప్రభాతవార్త :*

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫలితాల్లో వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వివిధ సంక్షేమ వసతి గృహాల్లోని పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 45 మంది విద్యార్థులకు, అదేవిధంగా ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 20 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టరేట్లో బుధవారం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులలో పరీక్షల పట్ల భయం పారద్రోలి ప్రోత్సహించుటకు గాను ప్రత్యేకంగా రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విందు భోజనం (దావత్) ఇస్తానని చెప్పిన క్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ అభినందన సభలో కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలసి కేక్ కట్ చేసిన అనంతరం విద్యార్థులను జ్ఞాపికలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ టాపర్లు, వారి తల్లిదండ్రులు అసాధారణమైన ప్రతిభ కనబడుచుటకు కష్టపడి సాధించిన లక్ష్యం, అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున అందించవలసిన సాయం తప్పకుండా అందిస్తామని పిల్లల తల్లిదండ్రులు పిల్లలకు ప్రోత్సహిస్తూ వాళ్ళను ఉన్నత శిఖరాలకు చేరుకొనుటకు ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పిల్లలకు భవిష్యత్తులో తీసుకోవలసిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొనుటకు జిల్లాలో రిటైర్డ్ హెడ్మాస్టర్లు, అపార అనుభవం కలిగిన వారితో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించినందున 10వ తరగతి ఉత్తీర్ణత లో గతంలో కంటే మెరుగైన ఫలితాలు తీసుకు రాగలిగామని అన్నారు. చదువుకు ఎప్పటికీ ముగింపు ఉండదని, జీవితంలో పదిమందికి ఉపయోగపడేలా ప్రతి విద్యార్థి పనిచేయాలని అన్నారు. రానున్న భావితరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా విద్యార్థులు నిలవాలని కోరారు అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి, జెడ్పి సీఈవో రాంరెడ్డి డిఇఓ జ్ఞానేశ్వర్, డిఆర్డిఓ కౌసల్యాదేవి వివిధ సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థుల, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ గ్రామీణ ప్రజల్లో మారని కుల వివక్ష

**వార్తకు స్పందించిన అధికార యంత్రాంగం**

**కొత్తూరులో పౌర హక్కుల దినోత్సవం**

**కుల మత రహితసమాజాన్ని నిర్మిద్దాం: తాసిల్దార్**

**దళితుల ఆలయ ప్రవేశాన్ని అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు: సీఐ శ్రీనివాస్**

**దళితులను అవమానిస్తే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.**

**ఎంఎస్పి రాష్ట్ర నాయకులు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ.**

*వరంగల్ కలెక్టరేట్ మే 2 ప్రభాతవార్త :*

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో ప్రేమ వివాహం చేసుకున్న దళిత మహిళలను పెద్దమ్మ తల్లి ఆలయ ప్రవేశాన్ని ముదిరాజు కుల పెద్దలు ఇటీవల అడ్డుకున్న సంఘటనను ఏప్రిల్ 30న వార్త దినపత్రికలో వరంగల్ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో మారని కుల వివక్ష కథనానికి రాయపర్తి మండల తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్ మొదలగు అధికార యంత్రాంగం స్పందించి శుక్రవారం కొత్తూరు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతనలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రజలు భారత రాజ్యాంగంలో పొందపరిచిన చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశాన్ని ఆదర్శవంతంగా నిలపడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగంలో స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతత్వం మొదలగు అంశాలు చేర్చి మనుషులందరూ సమానమే, ఒక కులం ఎక్కువ మరొక కులం తక్కువ అనే బేధాలు లేవని అందరూ సమానంగా జీవించాలని రాజ్యాంగంలో చెప్పడం జరిగిందన్నారు. ఈ కులవివక్షత పోవాలని ఉద్దేశంతోనే కులాంతర వివాహాలు చేసుకొని సమాజానికి ఆదర్శంగా నిలబడాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రాయడం జరిగిందని గుర్తు చేశారు. ఎవరైనా కులం పేరుతో రెచ్చగొట్టే వారికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ గ్రామంలో ఉండబడిన అన్ని కులాల ప్రజలు కలిసిమెలిసి సోదరా భావంతో ఒకరికొకరు గౌరవించుకోవాలని అందరూ సమిష్టిగా ఉండాలని ప్రతి ఒకరు మీ పిల్లలను ఉన్నంత చదువులు చదివించాలని తద్వారానే సమాజంలో మార్పు జరుగుతుందని ఆయన చెప్పారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో అవమానాలు భరించి చదువుకోవడం ద్వారానే ఈ దేశానికి ప్రపంచ దేశాలు ప్రశంసించే విధంగా రాజ్యాంగాన్ని అందించడం జరిగిందని మహేందర్ మాదిగ తెలిపారు. అంటరానితనం కుల వివక్షత నిర్మూలించి కులమత రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. దళితుల పట్ల చులకనా భావం, చిన్న చూపు చూడడం, అంటరానితనం, కుల వివక్షతతో నిందించడం జరిగితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అలసత్వం వహించకుండా సత్వర చర్యలు చేపట్టకపోతే సంబంధిత శాఖల పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో కుల మత వర్గ భేదాలు లేకుండా అందరూ సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని సూచించారు. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకొని కులమత రైతు సమాజం నిర్మిద్దామని అందుకు యువత ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల పట్ల అంటరానితనం కుల వివక్ష చూపరాదని, దళితుల ఆలయ ప్రవేశాన్ని అడ్డుకుంటే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని సంబంధిత వ్యక్తులపై శాఖా పరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాలుగు రోజుల కిందట కొత్తూరు గ్రామంలో పెద్దమ్మ తల్లి ఉత్సవాలలో ముదిరాజ్ కులానికి చెందిన అబ్బాయిని ఎస్సి కులానికి చెందిన అమ్మాయిలు ప్రేమ వివాహం చేసుకోవడం కారణంగా ముదిరాజు కుల పెద్ద మనుషులు ఆలయ ప్రవేశం అడ్డుకోవడం సరైంది కాదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం అయినట్లయితే, కుల పెద్ద మనుషులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాయపర్తి ఎంపీడీవో కిషన్, రాయపర్తి మాజీ ఎంపీటీసీ రామచంద్ర మాదిగ ఐత రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అయిత జంపి మాదిగ ఎమ్మార్పీఎస్ రాయపర్తి మండల అధ్యక్షులు రాజు మాదిగ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ కొత్తూరు గ్రామస్తులు యాకయ్య మాదిగ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యాకయ్య మాదిగ టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు మాదిగ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చిన్న పెల్లి రమేష్ మాదిగ దిలీప్ మాదిగ కారోబార్ సురేష్ మాదిగ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు డీలర్లు హై స్కూల్ హెచ్ఎం గ్రామ ప్రజలు మహిళలు వివిధ కులాల పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## ఎస్.ఎస్.సి ఫలితాల్లో సిల్వర్ క్రౌన్ హై స్కూల్ జయకేతనం

*వరంగల్ కలెక్టరేట్ మే 2 ప్రభాతవార్త :*



నగరంలోని రంగశాయిపేట తిమ్మాపూర్ క్రాస్ వద్ద గల సిల్వర్ క్రౌన్ హై స్కూల్ విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ కూచన కవిత శుక్రవారం విలేకరులకు తెలిపారు. మొత్తం 600 కు గాను సిహెచ్ అభినవ్ 558, సిహెచ్ నక్షత్ర 549, వి మణిదీప్ 543, పి సుస్మిత 540, అలాగే ఇంకా 9 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 100కు 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించినట్లు తెలిపారు. మా పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు విశాలమైన ఆట స్థలాలు, డిజిటల్ క్లాస్ రూమ్ లు, నిరంతర పర్యవేక్షణతో విద్యార్థుల నైపుణ్యాలు పెంచుతున్నట్లు తెలిపారు. విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు మరియు పోటీ పరీక్షలలో సైతం రాణించేలా బోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఫలితాలు రావడానికి కారణమైన పాఠశాల అధ్యాపక బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వడిచర్ల ప్రసాద్ బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలి

**నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు**



*నడికూడ,మే 2,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు మాజూరు చేసి ఆదుకోవాలని నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావ్ పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో నడికూడ ను మండలం చేశారన్నారు. మండల అభివృద్ధి దృష్ట్యా మండల కేంద్రంలో డబుల్ రోడ్డు మంజూరు చేసి పనులు చేయడం జరిగింది.రోడ్డు వెడల్పు కోసం సహకరించి ఇండ్లు కోల్పోయిన వారికి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 66 ఇండ్లు మంజూరు చేయగా అందులో పది మంది నిర్మాణం చేపట్టగా వారికి బిల్లులు కూడా ఇప్పించడం జరిగిందన్నారు. మిగతా వారు ఆర్థిక పరిస్థితి కారణంగా ఇల్లు కట్టుకోలేకపోయారని తర్వాత ఎలక్షన్ కోడ్ రావడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటిని నిలిపివేయడం జరిగిందన్నారు. మండల అభివృద్ధి కోసం రోడ్డు వెడల్పుకు సహకరించి ప్రస్తుతం కొందరు అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని మాజీ సర్పంచ్ రవీందర్ రావు కోరారు.

## పింగిళి వెంకట్రాం నరసింహారెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలి

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో శుక్రవారం రోజున శివాలయంలో పింగిళి వెంకట్రాం నరసింహారెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలని కోరుతూ మహిళ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ వెంకట్రాం నరసింహారెడ్డి గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేశారని, ప్రస్తుతం కిసాన్ సెల్ అధ్యక్షులుగా పని చేస్తూ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చడంలో ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటారని ఈ సందర్భంగా అన్నారు. గొడిశాల సంధ్య, గొడిశాల భారతి, గొడిశాల వజ్రమ్మ, పాలకుర్తి రాజేశ్వరి, చందుపట్ల రుక్మిణి, అపర్ణ, విజయ, లక్ష్మి, పావని, రజిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# వీహెచ్‌పీ ఆధ్వర్యంలో జగద్గురువుల జయంతి వేడుకలు

జనగామ, మే 2 ప్రభాతవార్త :

అద్వైత సిద్ధాంతకర్త జగద్గురు ఆదిశంకరాచార్యులు, విశిష్టాద్వైత సిద్ధాంతకర్త భగవత్ రామానుజాచార్యుల జయంతులను పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జగద్గురువుల జయంతి వేడుకలను నిర్వహించారు. ప్రముఖ ఆధ్యాత్మిక తత్వవేత్త డాక్టర్ మోహనకృష్ణ భార్గవ ఆధ్వర్యంలో జగద్గురువుల చిత్రపటాలకు విశేష ఆరాధనలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక, ఆధ్యాత్మిక, ధార్మిక చైతన్యానికి జగద్గురువులు ఆదర్శమని అన్నారు. సాక్షాత్ పరమేశ్వర అంశంగా ఉదయించిన ఆదిశంకరులు యావత్ భారతావని పర్యటించి అవైదిక మతాలను ఖండించి ధర్మస్థాపన చేసారని, చతురమ్నాయ పీఠాలను స్థాపించారని,



బ్రహ్మసూత్ర భాష్యాలు వంటి అనేక సద్గ్రంథాలను రచించి అందించారని అన్నారు. అందరిలోను అనంత విశ్వంలోను ఉన్నది పరమాత్ముడే అనే అద్వైత సిద్ధాంతాన్ని అందించారని అన్నారు. భగవత్ రామానుజులు ఆదిశేషుడి అంశగా జన్మించి కుల, మత, వర్గ, జాతి బేధం లేకుండా భగవంతుడు అందరివాడు. భగవంతుడి శరణాగతి ముక్తిమార్గంగా విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని, నిమ్న, గిరిజన, దళిత వర్గాలలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపి సమతామూర్తిగా నిలిచారని అన్నారు. ఇరువురు జగద్గురువులుగా నిత్య స్మరణీయులుగా నిలుస్తారని, వారిని ఆరాధించడం, వారు బోధించిన వైదిక, ధార్మిక మార్గంలో నడవడం మనందరికి కర్తవ్యమని అన్నారు. అంతేకాకుండా వారి జీవిత చరిత్రలను పాఠ్యపుస్తకాల్లో బోధించాలని అతిపిన్న వయసులో వారు సాధించిన విజయాలు రాబోయే తరాలకు అందాలని కోరారు. ప్రముఖ ఆధ్యాత్మిక, ధార్మిక, సామాజిక కార్యకర్త పాల్గొని ప్రసంగించారు. గంగరాజు శ్రీనివాస్ రావ్, వేముల సదానందం, మెంతన మణి, కుందారపు భైరునాథ్, యెలసాని కృష్ణమూర్తి, యాదగిరి, దామోదర్, వేణుగోపాల్, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, హర్షవర్ధన్, ఉల్లెంగుక రాజు, రాజేశ్వర్, రవి, అనీల్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

జనగామ టౌన్, మే 2 ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జనగామ సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనగామ తహసీల్దార్ హుస్సేన్, సహాయ అధికారి కలెక్టర్ కార్యాలయం, అధికారి (సూపరింటెండెంట్) ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

తరిగొప్పుల, మే 2 ప్రభాతవార్త :



ప్రధాని నరేంద్ర మోడీ నేత్రుత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన తీసుకోవడం చారిత్రాత్మక విషయమని భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం కులగణనపై స్పష్టమైన ప్రకటన చేయడం అన్ని సామాజిక వర్గాలకు రాజకీయంగా ఉపయుక్తకరమని, అదే విధంగా దేశ పురోగతిలో అన్ని సామాజిక కుల వర్గాల భాగస్వామ్యం ఉంటుందని అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కులగననపై స్పష్టమైన ప్రకటనను దేశ ప్రజలందరూ స్వాగతిస్తున్నారన్నారు. సీనియర్ నాయకులు ఎడెల్లి రాం నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రాం బ్రహ్మాచారి, కొన్నె రాజు, తల కొక్కుల శ్రీనివాస్, జంగ వీరకుమార్, కలకుంట్ల రాజేందర్, బెల్లం రమేష్, మూడవత్ రవి నాయక్, భూక్య శ్రీకాంత్ నాయక్, కనకరాజు, రావుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రామానుజుల, శంకర జయంతి వేడుకలు

జనగామ కల్చరల్, మే 2 ప్రభాతవార్త :



జనగామ జిల్లా కేంద్రంలోని గణేష్ వాడలోని బొౖరెంకయ్య గుడిలో జనగామ భక్త బృందం వారిచే రామానుజాచార్య, జగద్గురు ఆదిశంకరాచార్యులు జయంతి సందర్భంగా శుక్రవారం వారిని కీర్తించుకుంటూ, భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్రనామ పారాయణం, సౌందర్యలహరి పారాయణం పాటించారు. అనంతరం గణనాధుడికి సమర్పించిన పూలు, పండ్లు ప్రసాదాలు భక్తులకు అందించారు. అదేవిధంగా పహల్గామ్‌లో మరణించిన హిందువుల దాడిని ఖండిస్తూ, మరణించిన హిందువులకు శివసాహిత్యం, విష్ణు సాహిత్యం కలగాలని మోక్ష దీపం వెలిగించి సంతపం తెలియచేశారు. ఆలయ అర్చకులు చిదంబరశాస్త్రి మహిళా భక్తులు పజ్జూరి శారద, కల్పనా, మాధవి, వరలక్ష్మీ, రాధిక, నాగజ్యోతి జనగామ భక్త బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలో ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

జనగామ టౌన్, మే 2 ప్రభాతవార్త :





పదవ తరగతి వార్షిక పరీక్షలలో జనగామ ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అందులో భాగంగా జాటోత్ వెంకన్న ఆశ్రమ పాఠశాలలో అత్యధిక మార్కులు పొందిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరాం పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ బి.వాసు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామలోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 28మంది వార్షిక పరీక్షలకు హాజరు కాగా, అత్యుత్తమ ఫలితాలు సాధించారు. 6గురు విద్యార్థులు 500 పైన మార్కులు, 12మంది 450పైన మార్కులు, ఆరుగురు విద్యార్థులు 400పైన మార్కులు, ముగ్గురు విద్యార్థులు 377 పైన మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా టీటీడీఓ ప్రేమకళ, ఏటీడిఓ రూపాదేవి, ఏసిఎం సారయ్య దొర విద్యార్థులను, ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ గిరిజన పాఠశాలల్లో విద్యార్థులు చేరాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరారు.

## బీఆర్‌ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ నియోజకవర్గం అడవికేశవపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త భాదవత్ మోహన్ విద్యుత్ స్తంభం మీద పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. గాయాలైన వెంటనే అతన్ని ఘటకేసర్‌లోని నీలిమ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం నేరుగా ఆసుపత్రికి చేరుకుని మోహన్‌ను పరామర్శించారు. వైద్యుల నుంచి మోహన్ ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోహన్ పూర్తిగా కోలుకునే వరకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## కడియంను విమర్శిస్తే రాజయ్యకు పుట్టగతులు ఉండవు

రఘునాథపల్లి, మే 2 ప్రభాతవార్త :



కడియం శ్రీహరిని విమర్శించే నైతికత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు లేదని, కడియంను విమర్శిస్తే మీకు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్‌పార్టీ నాయకులు విమర్శించారు. శుక్రవారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో సింగిల్ విండో నూతన చైర్మన్ కంచనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయిత జయరాం గుప్తా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్‌రెడ్డి, జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, మాజీ జెడ్పీటీసి బొల్లం అజయ్ పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధికి చిరునామాగా నిలిచిన స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే రాజయ్యతోపాటు టిఆర్ఎస్ నాయకులకు లేదని వారు ఘాటుగా విమర్శించారు. రఘునాథపల్లిలో జరిగిన అభివృద్ధిపై ఎక్కడ టైంఇస్తే అక్కడ మీకు చర్చకు సిద్ధమా అని వారు సవాల్ విసిరారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ తాటికొండ రాజయ్య అని విమర్శించారు. రాష్ట్రంలోనే ఉపముఖ్యమంత్రి పదవిని కోల్పోయినచేసిన చరిత్ర నీదని, మాజీ సీఎం స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి పుణ్యాన ఎమ్మెల్యేగా గెలిచారు కానీ మూడు సార్లు ఓడిపోయిన చరిత్ర నీదన్నారు. పార్టీ మారిపోయిన చరిత్ర నీదని, ఇప్పటికైనా విమర్శలు మానుకోవాలని, కడియం శ్రీహరితో పెట్టుకుంటే ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు. త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల్లో మిమ్మల్ని గ్రామాల్లో రాకుండా ప్రజలు తరిమి కొడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో రాపోలు రామ్మూర్తి, మనోహర్, మార్కెట్ డైరెక్టర్ సిద్ధులు, మల్లేశ్, రమేష్. బాష్మియా, ఈశ్వరయ్య,వల్లాల పురుషోత్తం, కొలిపాక మల్లేష్, రవీందర్ నాయకులు పాల్గొన్నారు.

## మామిడి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి

గార్ల, మే2 ప్రభాతవార్త:

అకాలంగా భారినుండి అతిభారిగా వీచిన గాలి దుమారానికి మండలంలోని మామిడి కాయలు నేలరాలాయని, దీంతో అపారనష్టం వాటిల్లిన మామిడి రైతులను ఆర్థికంగా ప్రభుత్వమే ఆదుకోవాలని భారతీయ జనతాపార్టి మైనార్టిమోర్చా రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్ డిమాండ్ చేశారు. గురువారం రాత్రి అకాలంగా భారిగా ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన అకాలవర్షాలకు మామిడి రైతులు అపారంగా నష్టపోయారన్నారు. మండల పరిధి మద్దివంచ గ్రామంలోని శ్రీరాంవిజయ్‌కుమార్ అనే రైతు తన మామిడి తోటలో రాత్రి వీచిన గాలులకు మామిడి కాయలు కాస్త నేలరాలడంతో కన్నీరుమున్నీరుగా విలపించాడని ప్రభుత్వం నష్టపరిహారాన్ని అంచనా వేసి తగు ఆర్థికంగా సహాయంను అందించి ఆదుకోవాలని కోరారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, మే 2, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఒక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి మరియు గాలి భీభత్సానికి కోతకు వచ్చిన వరి మరియు ఇతర పంటలు నేలమట్టం కావడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంట కోత సమయంలో జరిగిన నష్టం రైతును మానసికంగా కృంగదీసిందన్నారు. కొన్ని చోట్ల కోతలు పూర్తి చేసుకొని అమ్మకానికి కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురుచూస్తున్న రైతుల ధాన్యం వర్షానికి తడవడం జరిగిందన్నారు .తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని, పంట నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయిలో నేను పరిశీలించి అధికారులకు విన్నవించిన ఎలాంటి



ప్రయోజనం లేదని, రైతులను పట్టించుకునే స్థితిలో గెలిచిన ప్రజాప్రతినిధులు గాని అధికారులు గాని లేరన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు రోడ్ల పైన ధర్నాలు చేసిన చలనం లేదన్నారు. పోలీసుల చేత అరెస్టు చేయించారు తప్ప రైతులకు మాత్రం భరోసా ఇవ్వలేక పోయారన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో జరిగిన పంట నష్టాన్ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పరిశీలించి రైతులకు భరోసా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కోరారు.

# ఫసల్ భీమా యోజన పథకాన్ని అమలు చేయాలి

నల్లబెల్లి, మే 2, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం అన్నదాతల సౌకర్యార్థం అమలు చేస్తున్న ఫసల్ భీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను సంబంధిత అధికారులచే వెంటనే సర్వే చేయించి వారికి ఎకరాకు 50వేల రూపాయల నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం అందించి ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సమస్యలు, సంఘటనలు ఎదురవుతాయని గుర్తించి ముందస్తుగా కేంద్ర ప్రభుత్వం ఈ ఫసల్ భీమా యోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ భీమా ఫథకాన్ని రైతులకు అందే విధంగా అమలు చేసి ఉంటే వారికి 60 శాతం పరిహారం అందేదని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు రైతులకు అండగా ఉండేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్నదాతలకు అండగా భారతీయ జనతా పార్టీ ఉండి అన్నదాతలకు న్యాయం జరిగేలా ఉద్యమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మండల నాయకులు గుగులోతు తిరుపతి, వీర్ల నాగరాజు, భూక్య మైబు, కడియాల విజయ్, కొండ్లె రమేష్, గుగులోతు రామదాస్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, మే 2, ప్రభాతవార్త

క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రం ఆదర్శ వాణి పాఠశాలలో శుక్రవారం ఇటీవల పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కొత్త కార్తిక్ 563, బూర సాత్విక్ 558, మూల అవినాష్ 557 మార్కులు సాధించగా విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని, అనుకున్న గమ్యం నెరవేరాలంటే అహర్నిషలు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి వెల్లి బోధిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఆదర్శవాణి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత పొందినట్లు 62మంది విద్యార్థులకు హాజరు కాగా 30మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారన్నారు. విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రవి, డైరెక్టర్ బత్తిని బిక్షపతి, ప్రిన్సిపాల్ మణికంఠ స్రవంతి, సుదాకర్, స్వప్నచారి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సుభద్ర, పీఈటీ దేవేందర్, ఆరెల్లి చందన తదితరులు పాల్గొన్నారు.



# గాలి భీభత్సానికి ధ్వంసమైన చెట్లు, కరెంటు స్తంభాలు

నర్సంపేట, మే 2, ప్రభాతవార్త



ఈదురు గాలులు, వర్షం గాలి బీభత్సంతో నర్సంపేట డివిజన్ అతలాకుతలమైంది. శుక్రవారం మధ్యరాత్రి బీభత్సమైన గాలులతో పాటు వర్షం కురియడంతో పలు గ్రామాలలో ప్రధాన రహదారుల వెంట చెట్లు విరిగిపోగా విద్యుత్ స్థంబాలు పడిపోయాయి. వర్షానికి వరిపంటలు దెబ్బతినడమే కాకుండా కల్లాల్లో మిర్చిపంట మొక్కజొన్నలు తడిచిపోయాయి. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో రైతులు ఆరబోసిన వరి ధాన్యం వర్షం భీభత్సానికి వరికుప్పలు, నీటి ప్రవాహంలో కొట్టుకుపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండలంలోని పర్శునాయక్‌తండాలో వరి ధాన్యంతో పాటు వరి పంట ధ్వంసం కాగా మిర్చికల్లాలు తడిచి రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు మాదన్నపేట మాజీ ఎంపిటిసి శంకర్‌నాయక్, రైతు గవర్‌సింగ్ నాయక్‌లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని 22వ వార్డులో చెట్లు విరిగిపోగా విద్యుత్ స్థంబాలు విరిగి ఇండ్లపై పడ్డాయి. మధ్యరాత్రి పట్టణమంతా చీకట్లో ఉండిపోయింది. 22వ వార్డు మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్ విద్యుత్ అధికారులను పిలిపించి ట్రాక్టర్ల సహాయంతో కూలిన స్థంబాలను మరమ్మత్తులు చేయించారు. అదేవిధంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో రోడ్లకు అడ్డంగా చెట్లు కూలిపోవడంతో ట్రాన్స్‌కో అధికారులు కర్ణాటి వరుణ్‌రెడ్డి, ఇంచార్జి డైరెక్టర్ మధుసూదన్ వరంగల్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ కాశిడి గౌతమ్‌రెడ్డి, డీఈ టెక్నికల్ అన్నమల్ల ఆనంద్, నర్సంపేట డీఈ తిరుపతి, అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్లు డివిజన్ అంతా తిరిగి చెట్లను తొలగించి విద్యుత్ స్థంబాలను పునరుద్దరింప చేశారు. అదేవిధంగా పలు గ్రామాలలో వరిపంట చేతికి రాకుండా పోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

# కమ్యూనిటి భవన నిర్మాణ పనులు ప్రారంభం

చెన్నారావుపేట, మే 2, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావు పేటలో శుక్రవారం కుల సంఘాల భవన నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల కేంద్రంలో గొల్ల కుర్మ, విశ్వబ్రాహ్మణుల కోసం కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం రూ.10లక్షలు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్‌యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్‌లు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల సంఘాలకు చేయూతనివ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రఘు, కుల పెద్దలు కుండె కట్టయ్య, రుద్రమచారి, మంగ సదయ్య, హంస విజేందర్, సలేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.




# రెజ్లింగ్ కబడ్డీ శిక్షణ కేంద్రం ప్రారంభం

నర్సంపేట, మే 2, ప్రభాతవార్త



పట్టణంలోని మినీ స్టేడియంలో వేసవి కబడ్డీ, రెజ్లింగ్ క్రీడ శిక్షణ శిబిరాలను డీవైఎస్‌వో సత్యవాణి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా డివైఎస్ఓ సత్యవాణి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో శిక్షణ శిబిరంలో పాల్గొని, ఉత్తమ నైపుణ్యాలను అలవార్చుకోవాలని వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు క్రీడా సర్టిఫికెట్లు అందజేస్తామని, భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా పేరు ప్రఖ్యాతలు పొందాలని అలాగే నర్సంపేట మినీ స్టేడియంకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నుండి అమనుమతులు వచ్చాయని త్వరలోనే మిని స్టేడియంకు కబడ్డి రెస్లింగ్ క్రీడమ్ మ్యాట్లు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, వరంగల్ జిల్లా ఎస్‌జిఎఫ్ఐ సెక్రెటరీ సోనబోయిన సారంగపాణి, వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుండేటి రవీందర్ గౌడ్, వరంగల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య, వరంగల్ జిల్లా రగ్బీ అసోసియేషన్ సెక్రెటరీ ఉడుతల శ్రీకాంత్ ముదిరాజ్, స్టేడియం ఇన్చార్జ్ కబడ్డీ రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్, అథ్లెటిక్ కోచ్ ఉరుసుల శేఖర్ యాదవ్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు వరప్రసాద్, పుల్లూరి సుమన్ గౌడ్ మరియు 80మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధులకు 105 జన్మదిన వేడుక జరిపిన కుటుంబ సభ్యులు

ఖానాపురం, మే 2, ప్రభాతవార్త



బుధరావుపేట గ్రామానికి చెందిన చీమల బక్కమ్మకి వారి కుటుంబ సభ్యులు 105 జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో బక్కమ్మ కొడుకులు, బిడ్డలు, మనవరాల్లు, మనవాళ్లు, ముని మనవాళ్లు, మనవరాలు అందరూ పాల్గొన్నారు.

# పంట పొలంలోనే రైతు దుర్మరణం

చెన్నారావుపేట, మే 2, ప్రభాతవార్త



యంత్రంతో వరిపంట కోపిస్తున్న సమయంలో రైతు దుర్మరణం చెందిన విశాదకర సంఘటన మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం నెలకొంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ముగ్ధుంపురం గ్రామానికి చెందిన ఇస్లావత్ రావుజ్య(60) అనే రైతు తన వరిపంట చేతికందడంతో ఆర్వెస్టర్ యంత్రాన్ని తీసుకొచ్చి వరికోత కోయిస్తున్నాడన్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వాహనం వెనుకనుండి పడటంతో అక్కడే ఉన్న రైతు రావుజ్య ప్రమావశాత్తు క్రింద పడగా తలపగిలి అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. కాగా మృతుని భార్య జానకి, కూతురు ఉందన్నారు. కాగా మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు. కాగా తన సొంత పంట పొలంలోనే రైతు ప్రమాదవశాత్తు చనిపోవడంతో తండాలో విషాదచాయలు అలుముకున్నాయి.




# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, మే 02, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కట్టా రామచంద్ర మూర్తి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా హెల్త్ స్కీము అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా పి ఆర్ సి లో పెంపుదల ఉండాలని, ప్రతి జిల్లా కేంద్రంలో పనిచేసిన ఉద్యోగులకు క్లైమేట్ అలవెన్స్ మంజూరు చేయాలని, నగదు రహిత వైద్యం అన్ని వైద్యశాలలో అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ



ఉద్యోగులకు, పెన్షన్ దారులకు ఆదాయపు పన్ను నుండి మినయించాలని, ప్రతి సంవత్సరం డిసెంబర్ 17న అఖిలభారత పెన్షన్ డే గా ప్రభుత్వం నిర్వహించాలని, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు . నూతన జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అదనపు కేడర్ను ఏర్పాటు చేయాలని, మెడికల్ ఇన్వాల్యుయేషన్ కమిటీలను ఏర్పాటు చేసి కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రిటైర్డ్ ఉద్యోగులకు జిల్లా కేంద్రాల్లో నివేశన స్థలాలను ఇవ్వాలని, రిటైర్డ్ ఉద్యోగులను వలు శాఖలలో అవసరాలకు అనుగుణంగా నియమించుకోవాలని ఆయన కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వగడాల ఐలయ్య, ఉపాధ్యక్షులు గాదం పోచయ్య ,అసోసియేషన్ అధ్యక్షులు అడపా రాజయ్య, కోశాధికారి లావుడియా రాము నాయక్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విక్రమ్ సింగ్, పుప్పాల రామారావు, నారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మణరావు, రామన్న పాల్గొన్నారు.

## శ్రమ శక్తి అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

భూపాలపల్లి, మే 02, ప్రభాతవార్త



ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన "మే డే" వేడుకల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన మద్దినేని శేషారత్నంకు శ్రమశక్తి అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి, మంత్రుల ఆధ్వర్యంలో "శ్రమ శక్తి" అవార్డును మద్దినేని శేషారత్నంకు ప్రదానం చేశారు. కాగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం అధ్యక్షురాలు, శ్రమశక్తి అవార్డు గ్రహీత మద్దినేని శేషరత్నంకు భూపాలపల్లి ఏరియాకి చెందిన ఐ ఎన్ టి యు సి యూనియన్ నాయకులు, హాస్పటల్ సిబ్బంది శుక్రవారం మంజూరు నగర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సన్మానం చేశారు. ఫిట్ సెక్రెటరీ మహబూబి, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ శశి, హాస్పటల్ ఇన్చార్జి రామచందర్, శ్వేత, జీవ కుమారి, కనక లక్ష్మీ ,, స్వర్ణలత, దివ్య, జరీనా, విద్యాసాగర్, కప్పల కుమారస్వామి, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్, సందీప్, దుర్గా ప్రసాద్, పాషా, హనుమంతు, అరుణ్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కులగనన చారిత్రాత్మక నిర్ణయం

### బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్

చిట్యాల, మే 2 ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త కుల గణన చేయాలని ప్రకటించడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ బీసీలు అంతా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి రుణపడి ఉండాలని కోరారు. దశాబ్దాల కాలంగా బీసీలు రిజర్వేషన్లకు దూరమై తీవ్రంగా నష్టపోయారని అన్నారు. బీసీలకు సైతం రాజ్యాధికారం అందాలని ప్రతి ఒక్క బిసి రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలనే సదుద్దేశంతో ప్రధాని మోడీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా బీసీలంతా ఏకతాటి మీద నిలబడి నరేంద్ర మోడీ కి భారతీయ జనతా పార్టీకి అండగా ఉండాలని ఆయన కోరారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, బీజేపీ సీనియర్ నాయకులు చెక్క నరసయ్య, గుండ సురేష్ , ఉపాధ్యక్షుడు గజనాల రవీందర్, ఓదెల శ్రీహరి ,నల్ల శ్రీనివాస్ రెడ్డి, మైదం శ్రీకాంత్ ,అనుప మహేష్, వల్లాల ప్రవీణ్ ,కేంసారపు ప్రభాకర్ ,రావుల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతుల పరిస్థితి మరి దయనీయం

### నేల వాలిన వరి పంటలను చూసి రోధిస్తున్న రైతులు

### ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి

గణపురం మే 02 ప్రభాతవార్త



అకాల వర్షాకు కౌలు రైతుల పరిస్థితి మరి దయనీయంగా మారింది.చేతికందే దశలో వరి పంట చేజారి పోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బుధవారం, గురువారాల్లో భారీ వర్షం పడటంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. కోత సమయం లోనే భారీ వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. ఈదురు గాలులు భారీ వర్షానికి పూర్తిగా వరి పంటలు నేలా వాలాయి. దీంతో పడిపోయిన పంటకు మొలకలు వచ్చే పరిస్థితి కనిపిస్తుంది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గణపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో అకాల వర్షం వల్ల భారీ నష్టం వాటిల్లింది మరో వారం రోజుల్లో వరి కోతలు ఊపందుకొనుండగా భారీ వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి మరి దయనీయంగా ఉంది చేతికందే దశలో వరి పంట చేజారి పోయిందని రైతులు కంటతడి పెడుతూ రోధిస్తున్నారు. వర్షంతో వరి రైతులు పంట కోయడం కష్టమేనని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనీసం పెట్టుబడి కూడా రాదని ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికి వస్తుందని ఆశతో ఉన్న రైతులకు నిరాశే ఎదురవుతుంది. ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## దెబ్బతిన్న పంటలు, ధ్వంసమైన ఇండ్లకు నష్టపరిహారం అందించాలి

భూపాలపల్లి, మే 02, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వలు మండలాల్లో గత రెండు రోజులుగా ఈదురుగాలులు అకాల వర్షం మూలంగా నష్టపోయిన రైతు కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. అకాల వర్షాల మూలంగా జిల్లాలోని పలు మండలాలలో చేతికి వచ్చిన మామిడి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని, కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యం తడిసి నీటిమయమైందని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ గ్రామాల్లో ఇండ్లు ధ్వంసం అయ్యాయని, వీటన్నింటి పైన జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టి. నష్టాన్ని అంచెనవేసి పంట నష్టపోయిన రైతులకు, ఇండ్లు కూలిపోయిన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. వాతావరణంలో వచ్చే మార్పులను ఎప్పుడు కప్పటికి ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తుంది. అకారాము అకారణంగా వచ్చే వర్షాలు, ఈదురుగాలులకు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సిపిఎం జయశంకర్ జిల్లా కమిటీ కార్యదర్శి బందు సాయిలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరెవరు పంట నష్టపోయారో ఎంత నష్టం వచ్చిందో, ఏ ఏ గ్రామాల్లో ఎన్ని ఇండ్లు ధ్వంసం అయ్యాయో వెంటనే ఎమ్మార్వోలకు దరఖాస్తులు ఇవ్వాలని సిపిఎం పార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తుంది. నష్టపరిహారం వచ్చేంతవరకు అధికార యంత్రం మీద ఒత్తిడి పెంచాలని సిపిఎం పార్టీ కూడా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి

### టీజీఎన్పిడిసిఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

### పనులపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎండి

గణపురం మే 02 ప్రభాతవార్త

భారీ వర్షం ఈదురుగాలుల వల్ల కూలిపోయిన విద్యుత్తు స్తంభాల పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని టీజీ ఎన్ పి డి సి ఎల్, సీ ఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన గణపురం మండలంలో యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. మండల కేంద్రంలో సుమారు 30కి పైగా విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో పాటు చెట్ల కొమ్మలు



విద్యుత్ వైర్లపై పడి విద్యుత్ సరఫరా నిలిచిపోయిన విషయం తెలిసిందే దీంతో సీఎం డి తో పాటు జిల్లా ఉన్నతాధికారులు మండల కేంద్రంలో జరిగిన నష్టాన్ని పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీజీఎం ఓపి టు రాజుచౌహాన్,జీఎం ఓపి టు సురేందర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ బి.మల్సూర్ నాయక్, డి ఈ ఓపి భూపాలపల్లి, సి పాపి రెడ్డి, డి ఈ టి టి వెంకటేశం, సిహెచ్ . సంపత్ రెడ్డి డి ఈ టి సీఎండీ, డి నాగరాజు, ఏ డి ఈ ఓపి భూపాలపల్లి వి రాజు, ఏ ఏ ఈ ఓపి రేగొండ, వెంకటరమణ, ఏ ఇ ఓపెన్ గణపురం సురేష్, భూపాలపల్లి విశ్వాసరెడ్డి, ఏఈ ఓపెన్ భూపాలపల్లి సింబంది తదితరులున్నారు.

## కులగనన నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుంది

### మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులు దీపక్ పటేల్

గణపురం మే 02 ప్రభాతవార్త



కులగనన నిర్వహించడం చరిత్రలో నిలిచిపోతుందని మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులు దీపక్ పటేల్అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సంవత్సరాల కలను నిజం చేసి భారతదేశ వ్యాప్తంగా కులగనన చేయడం శుభపరిణామమని అన్నారు. బీసీ లు ఇకనైనా ఆర్థికంగా, రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పిలవునిచ్చారు ఈకార్యక్రమంలో గండు రమేష్ పటేల్ జంగిలి శ్రీనివాస్ పటేల్ బొట్ల శ్రీనివాస్ పటేల్ మండల మున్నూరుకాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గాలి బీభత్సానికి బయ్యారం అతలాకుతలం

**-నెలకొరిగిన 136**

**ఏండ్ల మర్రిచెట్టు**





*బయ్యారం,మే2,ప్రభాతవార్త:*
బయ్యారం మండలకేంద్రంలో అర్ధరాత్రి వీచిన గాలి బీభత్సనానికి ముత్యాలమ్మ ఆలయం వద్ద ఉన్న 136సంవత్సరాలుగా ఉన్న మర్రిచెట్టు వెర్లతో సహా నెలమట్టమైంది. ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై భారీ వృక్షాలు నెలకొరగడంతో గంటల తరబడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సుమారు 150నుండి 300కిలో మీటర్ల వేగంతో వీచిన గాలి బీభత్సనికి మామిడి, వరి, మొక్కజోన్న పంటలు నెలవాలడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. జగ్గుతండా పరిధిలోని గుగ్రం రమేష్, భూక్య అమ్మి గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కరెంటు పొల్‌లు విరిగి విద్యుత్ స్థంబించింది. ఉరుములు, మెరుపులతో, పిడుగులతో భూమి దద్దరిల్లింది. మరికొన్ని చొట్ల విద్యుత్ స్థంభాలు, వైర్లు చెట్లపై పడడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో రైతులు కల్లాల్లో ఆరబోసిన వరిధాన్యం తడిసి ముద్దైంది. రైతులకు సామాన్య జనం గాలివాన బీభత్సనికి అతలాకుతలం అయ్యారు. మండలంలో రేకుల ఇండ్లు, గుడిసెలు గాలిదుమారానికి నెలవాలినట్లు సమాచారం. ఇల్లందు, మహబూబాబాద్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

# అకాల వర్షం.. అపార నష్టం

**-కొనుగోలు కేంద్రాల్లో తడిసి**

**ముద్దైన ధాన్యం**

**-లారీల కొరత కారణంగా**

**పెరుకపోయిన ధాన్యపు రాశులు**

**-ఆందోళనలో రైతన్నలు**



*మరిపెడ,మే2,ప్రభాతవార్త:*
మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి అపార నష్టం వాటిల్లింది. మండలంలో ఏర్పాటు చేసి ఊకెపి, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు రాశులు తడిసి ముద్ద అయ్యాయి. లారీల కొరత కారణంగా కొనుగోలు కేంద్రాల్లో పెద్దఎత్తున దాన్యపు రాశులు పెరుకపోయాయి. కాంట పెట్టిన వందలాది దాన్యం బస్తాలు సైతం తడిసిపోయాయి. ఆరుగాలం కష్టించి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంట తీరా చేతికందే సమయానికి కురిసిన అకాల వర్షంతో రైతులు కన్నీటి పర్యాంతం అవుతున్నారు. మండలంలోని వీరారం గ్రామంలో గత నెల 13న దాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చాఉరు. మార్చర్ రావడం లేదని కొద్దిరోజులు, తూకం వేయడానికి బస్తాలు లేవని మరికొద్ది రోజులు, దాన్యం తూకం పెట్టాక వారం రోజులుగా లారీ రాక ఆలస్యమైంది. దీంతో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి దాన్యపు రాశులతో పాటు తూకం వేసిన బస్తాలన్ని తడిసిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటను అమ్ముకోవాలన్న ఆత్రుతతో సుమారు 20రోజులుగా పడిగాపులు కాస్తున్నామన్నారు. అయినప్పటికీ సంబందిత అధికారుల అలసత్వం, నిర్వహకుల నిర్లక్ష్యం తొడై కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడిసిపోవడానికి కారణమైందని రైతులు ఆరోపిస్తున్నారు. దాన్యం తడిసిన రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఆందోళనకు దిగారు. ఇప్పటికైన అధికార యంత్రాంగం స్పందించి రోజుకు రెండు లారీల చొప్పున ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి కేటాయించాలని లేనియెడల అకాలంగా కురిసే భారీ వర్షానికి తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలయ్యే దుస్థితి దాపురించిందని ఆరోపించారు. పలువురు రైతులు తమ గొడును విలేఖరుల ముందు వెల్లబోసుకున్నారు. రైతుల దాన్యాన్ని కొనుగోలు చేయని పక్షంలో భారీ ఎత్తున మండల రైతులు ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

## తెలంగాణరాష్ట్ర అభిప్రాయాలను అనుసరించడం హర్షనీయం

*గార్ల, మే2 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన, కులగణన విషయాలను కేంద్రం అనుసరిస్తామని అనడం హర్షించదగిన విషయమని కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు. ఏఐసిసి, పిసిసి, డిసిసి అద్యక్షుల, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్‌పార్టి ఆద్వర్యంలో శుక్రవారం స్థానిక నెహ్రుసెంటర్‌లో ఏర్పాటు చేసిన క్షీరాభిషేకం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని కాంగ్రెస్‌పార్టి అగ్రనేత రాహుల్‌గాంధి, రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్రమంత్రుల చిత్రపటాలకు మండల కాంగ్రెస్‌నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు భవిష్యత్ బావితరాల భవితకు రానున్న రోజుల్లో రాహుల్‌గాంధి దేశప్రదానిగా ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందాలంటే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని గత రెండు సంవత్సరాలుగా ఒక ఉద్యమంగా ప్రజల్లోకి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన దేశంలో అనుసరించాలని కేంద్రం అనడం స్వాగతించాల్సిన విషయమనని సూచించారు. జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ కన్వీనర్ బాపనపల్లి సుందర్, పట్టణ అద్యక్షులు పల్లా నర్సయ్య, గోసు నగేష్, మండల కాంగ్రెస్ మహిల్యా అద్యక్షురాలు అనుముల గంగా, మండల నాయకులు గుగులోత్ శ్రీను, భూక్య మోహన్, భద్రాజీ, బొడ్డు నరసింహరావు, మేడేపల్లి దుర్గాప్రసాద్, తదితరులున్నారు.

## సింగరేణిలో హామీల అమలులో ప్రజా ప్రభుత్వం

*భూపాలపల్లి, మే 02, ప్రభాతవార్త*
రాష్ట్ర ప్రజా ప్రభుత్వ పాలనలో సింగరేణి కార్మికులకు న్యాయం జరుగుతోంది. సింగరేణిలో 3540 సంవత్సరాల వయో పరిమితి పెంపును అమలు చేస్తూ, నియామక పత్రాలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క , తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ , సింగరేణి సీఎండీ బలరాం నాయక్ చేతుల మీదుగా శుక్రవారం ప్రజా భవన్‌లో కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత ప్రభుత్వం పదేళ్లుగా అమలు చేయని హామీని కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు చేపట్టిన వెంటనే అమలు చేసి చూపిందనీ అన్నారు. సింగరేణిలో నియామకాలు, ఉత్పత్తి, కార్మికుల సంక్షేమం అన్నీ వేగంగా సాగుతున్నాయని తెలిపారు. కార్మికుల సొంతింటి కల, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు, మారుపేర్ల మార్పు, డిస్మిస్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరగా, దానికి సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధిత నిర్ణయాలను త్వరితగతిన తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్మికులకు నియామక పత్రాలు అందజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.



# మహబూబాబాద్ వార్త



## మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగుపై దృష్టిసారించాలి

**-జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖల అధికారి మరియన్న**

*మహబూబాబాద్ టౌన్,మే2,ప్రభాతవార్త:*



మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు. శుక్రవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాలో ఆయిల్‌ఫామ్, పండ్లతోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగుకు సమాయత్తం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు ఆయిల్‌ఫామ్, మిరప, పండ్ల, కూరగాయాల తదిరత కరపత్రాలను క్షేత్రస్థాయిలో అధికారలుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్, బిందు సేద్యం అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తరలించిన వారిపై చర్యలు తీసుకుంటాం

**-బయ్యారం తహశీల్దారు బి.విజయ**

*బయ్యారం,మే2,ప్రభాతవార్త:*



బయ్యారంలో అక్రమ మట్టి తొలకాలపై వార్త దినపత్రికలో ప్రచురించిన కథనాలపై బయ్యారం వార్త దినపత్రిక విలేఖరితో తహశీల్దారు బి.విజయ మాట్లాడుతూ సొలంవారి కుంటలో, మండలంలోని ఏ ఇతర కుంటలలో, చెరువులో, రెవెన్యూ భూమిలో, రైతు పట్టాభూములకు సంబందిత శాఖల అధికారుల అనుమతి లేకుండా మట్టి తరలించడం నేరమని మట్టి తరలించిన వారికి ఎటువంటి అనుమతులు లేవన్నారు. సొలెంవారి కుంట రెవెన్యూ పరిధిలోని 204సర్వే నెంబర్ కలిగి ఉన్నట్లు సర్వే నెంబర్‌లో కలిగి ఉన్నట్లు సర్వేయర్‌తో సర్వే చేసినట్లు తెలిపారు. ఆ సర్వే నెంబర్‌లో చిన్నపాటి కుంట ఉండడంతో దానిని గుర్తించి మండల ఇరిగేషన్ అధికారులకు, మైనింగ్ అధికారులకు పత్రిక కథనాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించామని తెలిపారు. వారిచ్చే సమాచారాన్ని బట్టి సొలెంవారి కుంటలో ఎన్ని క్యూబిక్ మీటర్ల మట్టి తరలింపు జరిగింది, దర్యాప్తు చేపట్టి చట్టపరంగా అక్రమ మట్టి తవ్వకం దారులపై చర్యలు తీసుకొని నివేదికను జిల్లా అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. దీనిపై ఇరిగేషన్ సబ్ డివిజనల్ అధికారి కృష్ణను వివరణ కోరగా సొలెంవారి కుంట మా పరిధిలో లేదని చిన్న కుంట జాతీయ ఉపాధి హామిలో నిర్మాణం జరిగిందన్నారు. ఈ ప్రాంతం బయ్యారం రెవెన్యూ పరిధిలోనే ఉన్నట్లు సమాచారం. మా పరిధిలో ఉంటే ఎప్పుడే తగు చర్యలు తీసుకునేవారం అన్నారు.

## కుల గణనతో అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం

*బయ్యారం,మే2,ప్రభాతవార్త:*
స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో 1956లో కుల గణన చేసి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేకపోయే సరికి కులగణన గుర్తుకొచ్చిందని బయ్యారం మండల బిజెపి అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం మండలకేంద్రంలో మోడీ ప్రభుత్వం బిసిల పక్షాన ఉందని ప్రజల పక్షాన ఉండేందుకు కులగణన సహాయపడుతుందని ఈ సహసోపేతమైన నిర్ణయం తీసుకున్నందున బిజెపి పార్టీని కొనియాడారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన అంటూ స్పష్టమైన కులగణన చేయలేదని కొన్ని కులాలకు బిసిలను కలిపి బిసిలుగా అభివర్ణించారని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కులగణన పారదర్శకతతో చేసి పరిపాలన అందరికి అందే విధంగా కృషిచేయనున్నట్లు తెలిపారు. తుమ్మల శ్రీనివాస్, నరేష్, మల్లేష్, ఉపేంద్ర, క్రాంతి, కృష్ణ, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి శైలజ

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-పదవి విరమణ పొందిన బిసి సంక్షేమ శాఖ అధికారి శైలజ దంపతులకు ఘన సన్మానం**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

బీసీ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహిస్తున్న టి.శైలజ ఏప్రిల్ 30వ తేదీన పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ అధికారులు సంఘాల అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ



వీడ్కోలు సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై బిసి సంక్షేమ శాఖ అధికారి శైలజ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ఏర్పాటు నుండి అధికారిని శైలజ బి సి సంక్షేమ శాఖ తో పాటు పలు శాఖల లో అదనపు బాధ్యతలను సైతం విజయ వంతంగా నిర్వర్తించారని తెలిపారు. నిబద్ధతకు మారూ పేరుగా ప్రభుత్వం పథకాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తూ చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి అని ప్రశంసించారు. జిల్లా లో అందరి మన్నలను పొందుతూ ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించిన అధికారిని శైలజ ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షి ంచారు. రాష్ట్ర గెజిటెడ్ సంఘం, కేంద్ర కమిటీ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా గెజిటెడ్ సంఘం అధ్యక్షులుగా శైలజ సేవలు అందించారని అన్నారు. ఉద్యోగిగా తన ప్రయాణంలో ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని శైలజకు శుభాకాంక్షలు తెలిపారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లి, మే 02, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కట్టా రామచంద్ర మూర్తి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా హెల్త్ స్కీము అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా పి ఆర్ సి లో పెంపుదల ఉండాలని, ప్రతి జిల్లా కేంద్రంలో పనిచేసిన ఉద్యోగులకు క్లైమేట్ అలవెన్స్ మంజూరు చేయాలని, నగదు రహిత వైద్యం అన్ని వైద్యశాలలో అందుబాటులో ఉండే విధంగా



ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్ దారులకు ఆదాయపు పన్ను నుండి మినయించాలని, ప్రతి సంవత్సరం డిసెంబర్ 17న అఖిలభారత పెన్షన్ డే గా ప్రభుత్వం నిర్వహించాలని, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు . నూతన జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అదనపు కేడర్ను ఏర్పాటు చేయాలని, మెడికల్ ఇన్వాల్యుయేషన్ కమిటీలను ఏర్పాటు చేసి కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రిటైర్డ్ ఉద్యోగులకు జిల్లా కేంద్రాల్లో నివేషణ స్థలాలను ఇవ్వాలని, ఇతర శాఖలకు బదిలీ చేయబడ్డ వీఆర్వోలను తిరిగి మాతృ సంస్థకు తిరిగి బదిలీ చేసి వారి అనుభవాలను ప్రభుత్వం వాడుకోవాలని కోరారు. అదేవిధంగా వీఆర్ఏలుగా గతంలో కొనసాగిన వారందరిని ప్రజల అవసరాల రీత్యా తిరిగి రెవెన్యూ శాఖలో చేర్చుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల ఐలయ్య, ఉపాధ్యక్షులు గాదం పోచయ్య ,అసోసియేషన్ అధ్యక్షులు అడపా రాజయ్య, కోశాధికారి లావుడియా రాము నాయక్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విక్రమ్ సింగ్, పుప్పాల రామారావు, నారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మణరావు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## కంచనపల్లి పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్‌గా జయరాములు

*రఘునాథపల్లి, మే 2 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇన్చార్జి చైర్మన్‌గా శుక్రవారం అదే గ్రామానికి చెందిన అయిత జయరాములు ఎన్నికయ్యారు. ఇటీవల అంతకు ముందు ఉన్న చైర్మన్ చీమలపాటి రవీందర్ అకాల మరణం చెందడంతో ఇన్చార్జి చైర్మన్‌గా డైరెక్టర్లు జయరాములును ఎన్నుకున్నారు. ఈఏడాది ఫిబ్రవరి 15వ తేదీ నాటికి పిఎసిఎస్ చైర్మన్‌ల కాలపరిమితి ముగిసింది. అయితే ప్రభుత్వం వీరి పదవీకాలాన్ని మరో ఆరునెలల పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన చైర్మన్ స్థానాన్ని భర్తీ చేసేందుకు డైరెక్టర్లు ఇన్చార్జి చైర్మన్‌ను ఎన్నుకున్నారు. మొత్తం 12మంది డైరెక్టర్లు ఉండగా ఆరుగురు జయరాములుకు మద్దతుగా ఉన్నారు. ఓటింగ్ సమయంలో ఐదుగురు శుక్రవారం జరిగిన ఎన్నికకు గైర్హాజర్ కావడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు డైరెక్టర్లు జయరాములును ఇన్చార్జి చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డిసిఓ కార్యాలయ అసిస్టెంట్ రిజిస్టర్ దివ్య, కంచనపల్లి ఇన్చార్జి సీఈవో డి.ప్రశాంత్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాములకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ లు ఎండి.భాషుమియా, పర్శసిద్దయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి, నాయకులు నామాల బుచ్చయ్య తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

*రఘునాథపల్లి, మే 2 ప్రభాతవార్త :*



విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఖిలా షాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో మండలంలో టాపర్స్ గా నిలిచినా విద్యార్థినీలను మహిళా శక్తి అవార్డుతో విద్యార్థులను ఘనంగా సత్కరించారు. 547మార్కులతో ఎస్.కిరణ్మయి మొదటి స్థానంలో, 529మార్కులతో ఏ. మానస రెండవ స్థానం లో నిలవగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతికుమార్ వారిని యూత్ కాంగ్రెస్ ప్రతిష్టాత్మక శక్తీ అవార్డు తో సత్కరించి, వారు భవిషత్తులో ఉన్నత చదువులు చదివి, తోటి విద్యార్థులకు స్ఫూర్తి గా నిలుస్తూ, ఉన్నత సమాజ నిర్మాణం కొరకు పాటుపడాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి చిటకోయిల హరిష్ అధ్యక్షతన జరగగా జిల్లా ప్రధాన కార్యదర్శి చిటకోరు సంపత్, గ్రామ అధ్యక్షులు కుమార్, మాజీ సర్పంచ్ శ్రీధర్, మాజీ ఎంపీటీసీ కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, గ్రామ సీనియర్ నాయకులు, గడ్డం అంజయ్య, దేవరాయ రాంచంద్రయ్య, రంగుసంతోష్ కుమార్, యూత్ అధ్యక్షులు బక్కరాజు, నితిన్, తరుణ్, వివేక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యుత్‌షాక్‌తో దుక్కిటెద్దు మృతి

*నెల్లికుదురు,మే 2, ప్రభాతవార్త*



మండలంలోని పీన్యాతండాలో దుక్కిటెద్దు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...మండలంలోని దుర్గాభవాని గ్రామపంచాయతీ శివారు పీన్యాతండాకు చెందిన బాదిత రైతు గుగులోతు రవి తండ్రి వాగ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, మునిగలవీడు విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధిలోని మదనతూర్తి ఫీడర్‌కు చెందిన విద్యుత్ ట్రాన్సుఫార్మర్‌ను విద్యుత్ అధికారులు కిందికి( తక్కువ ఎత్తులో) బిగించడంతో రోజువారి మాదిరిగానే మేత కోసం వెళ్ళిన దుక్కిటెద్దు మెసుకుంటూ, మెసుకుంటూ వెళ్ళిన క్రమంలో తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్సుఫార్మక్‌కు ఎద్దుకు తగిలి అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కాగ మృతి చెందిన ఎద్దు విలువ రూ.80వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

## ధాన్యం రాశిపై పెట్రోల్ చల్లి అంటించే యత్నం

**ముందు పోసినవి వెనుకకు.. వెనుకవి ముందుకు..**

**సిబ్బంది చేతి వాటంతో గోల్ మాల్ చేస్తున్నారని ఆరోపణ**

*నర్సింహులపేట,... ప్రభాతవార్త2:*



అధికారుల అలసత్వంతో అన్నదాత ఆగ్రహించి కొనుగోలు కేంద్రంలో సిబ్బంది క్రమ పద్ధతి పాటించడం లేదని చేతి వాటం ప్రదర్శించి గోల్ మాల్ చేస్తున్నారని ఆరోపిస్తూ.. వెనుకకు తెచ్చిన వారివి ముందు..ముందు తెచ్చిన వారివి వెనుకకు పెడుతున్నారని ఆరోపిస్తూ.. ఓ రైతు ధాన్యం రాశిపై పెట్రోల్ చల్లి తగలబెట్టేందుకు యత్నించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని పిఎసిఎస్ కొనుగోలు కేంద్రంలో శుక్రవారం జరిగింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. నర్సింహులపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రానికి నర్సింహులపేట గ్రామానికి చెందిన అంకం రామకృష్ణ అనే రైతు తనకున్న ఎకరం పొలంలో వరి పండించి ధాన్యాన్ని అమ్మడానికి కొనుగోలు కేంద్రానికి 25 రోజుల క్రితం తీసుకువచ్చాడు. గత ఐదు రోజుల క్రితం మాయిచ్చర్ కూడా వచ్చింది.. కానీ తనవి పెట్టకుండా వెనుక వచ్చిన రెండు మూడు రోజుల క్రితం పోసిన రైతులవి కాంటాలు ఎందుకయ్యాని ప్రశ్నిస్తూ..? తన ధాన్యం రాశిపై పెట్రోల్ పోసి అంటించే క్రమంలో అక్కడున్న రైతులు సిబ్బంది అడ్డుకొని తీసివేసి సముదాయించారు. అధికారులు స్పందించి సిబ్బంది క్రమ పద్ధతి పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈదురు గాలులు వర్షాభావం వల్ల ఆరబెట్టిన ధాన్యం మళ్లీ తడుస్తుందని మండలం మొత్తం అన్ని గ్రామాల రైతులు కేంద్రానికి తీసుకురావడంతో ఒకటే హమాలీ మూట కాంటాలు పెడుతుండడం కూడా జాప్యానికి కారణమవు తుందని ఇంకా కొంత మంది హమాలీలను సమకూరెచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కొంత మంది రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రోత్సహిస్తేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

*నర్సింహులపేట.,ప్రభాతవార్త,మే2*

తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహిస్తేనే ఉన్నత శిఖరాలను అధిరోహిస్థారని మండల విద్యాధికారి రామ్మోహన్ రావు అన్నారు. శుక్రవారం నర్సింహులపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను మేమెంటొ, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని సుశిక్షి తులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటారని అన్నారు. నాణ్యమైన భోజనం ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు పొందవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక మార్కులు సాధించిన ఆనంద్ మరియు కళ్యాణి విద్యార్థులకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శంకర్ నాయక్ ఒక్కక్కరికి రూ.500/ ల నగదును అందించారు. ఉపాధ్యాయులు వెన్నం వెంకట్ రెడ్డి,వడ్లకొండ వీరేందర్ తదితరులు ఉన్నారు.

# చెరువులో శవమై తేలిన బాలుడు

## తొలుత అదృశ్యమైనట్లు తండ్రి ఫిర్యాదు

## అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

*గూడూరు, మే 2, ప్రభాతవార్త*

మూడు రోజుల క్రితం అదృశ్యమైన బాలుడు అనుమానాస్పద స్థితిలో సమీపంలోని ఓ చెరువులో శవమై తేలాడు. తమ ఆటోను రోడ్డుపై నిలిపి తాను నిద్రిస్తున్న సమయంలో ఆటో నుండి బాలుడు అదృశ్యమైనట్లు తండ్రి పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా అదే ప్రదేశానికి కొద్ది దూరంలోనే ఉన్న చెరువులో బాలుడి శవాన్ని శుక్రవారం ఉదయం గ్రామస్తులు కనుగొన్నారు. దీంతో ఈ వ్యవహారం మిస్టరీగా మారింది. బాలుడు ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడా లేకా ఎవరైనా చంపి చెరువులో వేసారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని చిన్నఎల్లాపురం గ్రామానికి చెందిన వాంకుడోతు కృష్ణమూర్తి తన కుటుంబ సభ్యులతో కలిసి ఇదే మండలంలోని సీతానాగారం శివారు ఆదివారంపేటలోని తమ సమీప బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి గత నెల 30న తమ ఆటోలో వెళ్లారు. శుభకార్యం అనంతరం అదేరోజు రాత్రి తన భార్యను అక్కడే ఉంచి చిన్న కుమారుడు జాన్‌పాల్ (6)ను వెంట తీసుకొని కృష్ణమూర్తి ఆటోలో ఇంటికి (లక్ష్మణ్‌తండా) తిరుగుప్రయాణమయ్యాడు. కాగా సీతానాగారం-భూపతిపేట మార్గమధ్యంలో రోడ్డుపైన ఒక చోట ఆటో ఆపుకొని అందులోనే పడుకొని కొద్దిసేపటి తర్వాత లేచి చూసే సరికి తమ కుమారుడు జాన్‌పాల్ కనిపించలేదని, పరిసరాల్లో ఎక్కడ వెతికినా అతని ఆచూకి లభ్యం కాలేదని కృష్ణమూర్తి ఈనెల 1న గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దీనిపై దర్యాప్తు కొనసాగిస్తున్న తరుణంలోనే శుక్రవారం ఉదయం భూపతిపేట శివారులోని రాళ్ల చెరువులో సదరు బాలుడి మృతదేహం కనిపించినట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకొని బాలుడి మృతదేహాన్ని చెరువులో నుండి బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం నర్సంపేట మార్చురీకి తరలించారు. మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు కూడా సంఘటనా స్థలాన్ని పరిశీలించి జరిగిన సంఘటనపై ఆరా తీసారు. రోడ్డుపై ఆపి ఉన్న ఆటోలో నుండి బాలుడు అదృశ్యమవడానికి, ఆ తర్వాత చెరవులో పడిన సమయానికి మధ్యలో ఏం జరిగిందన్నది మిస్టరీగా మారింది. దీనిని ఛేదించేందుకు పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తుకు సిద్దమయ్యారు. ఇందులో భాగంగా కొన్ని సాంకేతిక పరమైన అంశాల వైపు కూడా ధృష్టి సారించినట్లు తెలిసింది. కాగా బాలుడి మృతదేహంపై గాయాలున్నట్టుగా కూడా గుర్తించినట్లు చెపుతుండగా బాలుడిని హతమార్చి దానిని ప్రమాదంగా చిత్రీకరించేందుకు చెరువులో పడేసారా అన్న కోణంలో కూడా పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అదే కనక జరిగితే ఈ ఘాతుకానికి పాల్పడింది ఎవరన్నది పోలీసుల దర్యాప్తులో వెల్లడయ్యే అవకాశం ఉంది. తండ్రి నిద్ర మత్తులో ఉన్న కారణంగానే ఆటోలో నేరుగా ఇంటికి వెళ్లకుండా మార్గమధ్యంలో ఆటో ఆపుకొని నిద్రకుపక్రమించాడని, ఆ సమయంలోనే ఇది జరిగినట్లుగా చెపుతున్నారు. ఈ విషయంలో పోలీసులు బాలుడి తండ్రిని కూడా విచారించనున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా బాలుడు జాన్‌పాల్ అదృశ్యమైనట్లుగా తొలుత కేసు నమోదు కాగా బాలుడి మృతదేహం అనుమానాస్పద స్థితిలో చెరువులో లభ్యం కావడంతో తిరిగి అనుమానాస్పద మృతి కింద కేసును ఆల్టర్ చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు.



### అంతా ఆగమాగం

# గాలివాన భీభత్సం

## తడిచిన ధాన్యం

*గూడూరు, మే 2, ప్రభాతవార్త*

మండలంలో గురువారం రాత్రి సంభవించిన గాలివాన భీభత్సం సృష్టించింది. అందరు ఆదమరచి నిద్రిస్తున్న వేళ అర్థరాత్రి దాటిన సమయంలో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో ప్రారంభమైన గాలివాన కొద్దిసేపు భీభత్సం సృష్టించింది. మండలంలోని పలు గ్రామాల్లో గాలిదుమారానికి విద్యుత్‌పోల్స్, చెట్లు నేలకొరిగిపోయాయి. గంటల కొద్ది విద్యుత్ సరఫరాకు అంతరాయమేర్పడింది. వ్యవసాయ, డొమెస్టిక్ లైన్స్‌కు సంబంధించి మొత్తం 22 విద్యుత్ స్థంభాలు పడిపోయినట్లు సంబంధిత విద్యుత్ అధికారులు తెలిపారు. ఆ తర్వాత పునరుద్దరణ పనులు చేపట్టారు. మండలంలోని కొల్లాపురం గ్రామంలో గాలిదుమారానికి రెండిళ్ల దెబ్బతినగా అందులో గుండెల వెంకటమ్మ ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా లేచిపోగా ఈ సంఘటనలో ఆమె కాలికి తీవ్రగాయాలయ్యాయి. దామరవంచలో 3 ఇళ్ల, ఎర్రకుంటతండాలో 2 ఇళ్లు పాక్షికంగా ధ్వంసమైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా అకాల వర్షం కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం పలుచోట్ల తడిచింది. గూడూరులోని ఐకెపి కేంద్రంలో బస్తాలు నింపి కాంటాకు సిద్దంగా ఉంచిన ధాన్యం వర్షానికి తడిచిపోవడంతో సంబంధిత రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రం వద్ద కూడా ఆరబెట్టిన ధాన్యం వర్షానికి తడిచిపోయింది. పలుచోట్ల కొనుగోలు కేంద్రాలను అధికారులు సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేసారు. ధాన్యం వర్షానికి తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా గురువారం రాత్రి కురిసిన వర్షం 3.24 సెం.మీ.గా నమోదైనట్లు అధికారులు తెలిపారు.





# భావిత కుటుంబాలకు 50 వేల చేయుత కాంగ్రెస్

*కొత్తగూడ మే 2 ప్రభాతవార్త*

జంగా మోనిక , జంగా నవ్యలత వారి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండలంలోని దుర్గారం కు చెందిన జంగా సంపత్ జంగా ఎల్లయ్య వారి కుమార్తెలు ఇటీవల కొత్తపల్లి సమీపాన ద్విచక్ర వాహనంపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి విదితమే నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి సూచనల మేరకు నేడు దుర్గారం లో విద్యార్థినిల దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిన్నారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కొత్తగూడ బ్లాక్ అద్యక్షులు సుంకరబోయిన మొగిలి,మాజీ జడ్పిటిసి పులుసం పుష్పలత శ్రీనివాస్ . మాజీ ఎంపీపీ బానోతు విజయ రూప్సింగ్, జాడి వెంకటేశ్వర్లు



గంగారం మండల అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాజీ సర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి శ్రీ సురేందర్. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇరుప రాజేశ్వర్ వల్లపు రంజిత్ జిల్లా నాయకులు,నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు సోలేం వెంకన్న మండల నాయకులుకే ఉపేంద్ర చారి మండల బ్లాక్ నాయక్. నరేష్ తదితరులు పాల్గొన్నారు




# ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం

*కొత్తగూడ మే 2 ప్రభాతవార్త*



భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు యాదగిరి మురళి మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం జనగణనతో పాటు కులగనను కూడా చేపట్టడానికి కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తుందని అన్నారు. అంతే కాకుండా ఈ యొక్క కులగనను శాస్త్రీయంగా నిర్వహించబోతున్నట్లు ప్రధాని మోడీ తెలపడం శుభపరిణామం అనీ, ఈ కూలగనన అణగారిన వర్గాలకు ఎంతో దోహదపడుతుందని వారి యొక్క అభివృద్ధికి బంగారు బాటలు వేస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు తోటకూరి మధు, బోనాల ప్రవీణ్ చారి, బోడ నవీన్ నాయక్, వాసం సారయ్య, మామిడి యకయ్య, గంగాపురం భిక్షపతి, హరిలాల్, సిరబోయిన యకయ్యా, అనిల్, వజ్జ రవి తదితరలు పాల్గొన్నారు.

# జంగ కుటుంబాన్ని పరామర్శించి 53 వేల ఆర్థిక సహాయం అందజేత

*కొత్తగూడ మే 2 ప్రభాతవార్త*

దుర్గరాం గ్రామంలో మరణించినటువంటి జంగ మోనిక జంగ నవ్య లత ప్రమాదవశాత్తు మరణ ించిన కుటుంబాలను పరా మర్శించి వారి కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసనిస్తూ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఆదేశానుసారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆ కుటుంబాలని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి రూ.53 వెలు ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీనివాస్ రెడ్డి మండల అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఢిల్లీ మోహన్రావు గజ్జి కొమురెల్లి,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గూగులోత్ సురేష్ , భూపతి తిరుపతి , ఏటుకూరి శ్రీను , అజ్మీరా రమేష్ , బొల్లు రవి, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, కాసర్ల సాంబయ్య , బోళ్ల అనిల్ గజ్జి సాయి, మాజీ ఎంపీటీసీస్వప్న లింగన్న , బోడదేవ్ సింగ్, బండి శివ, ఫుల్సమ్ రమేష్ ,బిరెల్లి శ్రీధర్ ,జల్లి మురళి, కాడబోయిన యాకయ్య, గూడెల్లి మల్లయ్యబి, అనిల్ రెడ్డి, బోడ రవి, పత్తిపాక వెంకన్న చారి, దుర్గారం గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ పరమేష్ మరియు గ్రామ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మె పోస్టర్ రిలీజ్ చేసిన జేపసీ నాయకులు

*మే 2, ప్రభాతవార్త హన్మకొండ టౌన్*

:శుక్రవారం ఆర్టీసీ వరంగల్ 1, వరంగల్ 2, హన్మకొండ డిపోలో సమ్మెకు సిద్ధం అంటూ జేఏసీ నాయకులు పోస్టర్ను రిలీజ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించకపోతే మే 6 అర్ధరాత్రి నుండి సమ్మెకు దిగుతామని జేఏసీ నాయకులు ఎం. శ్రీనివాస్, సిహెచ్ యాకస్వామి, వి. కే. స్వామి, బి. స్వామి, జి.ఎస్. పాణి, ఏ. మురళి, పి. శ్రీనివాస్, బి. ఎల్లయ్య, వి.సీ. కుమార్, పి. రవీందర్, పి. రమేష్ లు పోస్టర్ రిలీజ్ చేసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలైన 1. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం, 2. యూనియన్ల పునరుద్ధరణ, 3. సంపూర్ణ ఉద్యోగ భద్రత, 4. 2021 పి ఆర్ సి చేస్తామని హామీ ఇచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ప్రభుత్వం తమ సమస్యలు పట్టించుకోక పోవడం శోచనీయమని జేఏసీ నాయకుడు ఎం. శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహాలక్ష్మి శ్రీ పథకాన్ని మాకు ఎన్ని ఇబ్బందులు ఉన్నా అమలు చేస్తున్నామని, కాబట్టి తక్షణమే సమ్మె నోటీసులో మేము ఇచ్చిన 21 డిమాండ్లను వెంటనే పరిష్కరించి సమ్మెను నివారించాలని ప్రభుత్వానికి



# భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులు.. నీట్‌పరీక్షపై మంత్రి సమీక్ష

**- భూ సేకరణ జరిగిన భూముల వివరాలుఅప్‌డేట్ చేయాలి**

**- నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫెరెన్స్ హల్ నుంచి డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5నుంచి మే 20వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు.




పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్‌లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600చదరపు గజాలలోపు కట్టేలా చూడాలని అన్నారు. పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే.రామ కృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని, 72వేల 507అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పునఃరావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. ఈ వీడియో సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, ఆర్డీఓలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# తడిసిన వరి ధాన్యంను కొనుగోలు చేస్తాం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మహదేవపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**

*మహదేవపూర్(కాటారం), మే 2, ప్రభాతవార్త*

అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం మహదేవపూర్ మండల కేంద్రంలోని ఎర్ర చెరువు సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులతో కలిసి పరిశీలించారు. తడిసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కువ మొత్తంలో హమాలీలను ఏర్పాటు చేసి తడిసిన ధాన్యం మొలకెత్తక ముందే మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ, సహకార శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతుల పంటల వివరాలను నమోదు నివేదిక అందించాలని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం వివరాలు పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి అందించి నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, సహకార శాఖ అధికారి వాలియా నాయక్, తహసీల్దార్ ప్రహ్లాద రాథోడ్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# 63 మంది పోలీసు సిబ్బంది బదిలీ

**-ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

సాధారణ బదిలీల్లో భాగంగా 63 మంది పోలీసు సిబ్బందినీ బదిలీ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒక పోలీసు స్టేషన్‌లో ఐదు సంవత్సరాలు పనిచేసిన సిబ్బందికి స్థానచలనం కల్పించారు. పోలీసు స్టేషన్‌లలో ఖాళీలను సిబ్బందికి తెలుపుతూ, సీనియారిటీ ప్రకారం పోలీసు స్టేషన్‌లను కేటాయించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన బదిలీల్లో మొత్తం 63 మంది ట్రాన్స్ఫర్ కాగా 52 మంది



పోలీస్ కానిస్టేబుళ్లు, ఏడుగురు మహిళా కానిస్టేబుళ్ళు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఇద్దరు (అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు) ఏఎస్సైలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, జిల్లా పోలీసు కార్యాలయ ఏవో వసీం ఫర్హాన, ఎస్బీ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, డిపిఓ సూపరింటెండెంట్ వంశీ, ఎస్సై శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శివరాం రెడ్డి, సీసీ ఫసియోద్దీన్ పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.







## జ్యోతిర్లింగాల నగర్ లో కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభం

*మే 2, ప్రభాతవార్త హన్మకొండ టౌన్*

:తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ, ఆదేశాల అనుసారం జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, హన్మకొండ ఆధ్వర్యంలో హన్మకొండ జ్యోతిర్లింగాల నగర్ లో "జ్యోతిర్లింగాల యూనివర్సల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్" ను హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కె పట్టాభిరామారావు శుక్రవారం ప్రారంభించారు. ఇటీవల రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మీడియేషన్ సెంటర్ల ప్రారంభానికి గాను కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వాలంటీర్లకు మూడు రోజుల శిక్షణ ఇవ్వడం జరిగింది. మీడియేషన్ సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతు సమాజంలోని వ్యక్తులు, సమూహాల మధ్య ఏర్పడే వివాదాలను కమ్యూనిటీ మధ్యవర్తిత్వం ద్వారా శాంతియుతంగా పరిష్కరించగలిగితే సత్ఫలితాలు




ఉంటాయని, అన్ని కేసులు కోర్టుకు రాకుండా సత్వరంగా పరిష్కరించడమే మధ్యవర్తిత్వ విధానమని అభిప్రాయపడ్డారు. ప్రశాంతమైన సమాజ స్థాపనకు కమ్యూనిటీ పెద్దలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ క్షమాదేశ్ పాండే , కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఎస్సై పి. శ్రీకాంత్ , ఆ ప్రాంత కమ్యూనిటీ మధ్యవర్తిత్వ వాలంటీర్లు, కాలనీ వాసులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలను సందర్శించిన డిఎంహెచ్ఓ

*గూడూరు, మే 2, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యఆరోగ్యాధికారి రవి రాథోడ్ శుక్రవారం



సందర్శించారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్లతో పాటు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు చెందిన రిజిష్టర్లను ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు యమున, రాంబాబులతో పాటు సిబ్బందికి పలు సూచనలు చేసారు. వేసవిలో తగిన జాగ్రత్తలు పాటించాలని, ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను ముందించే విధంగా పని చేయాలని కోరారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు అవసరమైన మందులన్నింటినీ నిల్వ ఉంచుకోవాలన్నారు. పిహెచ్‌సిలలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఆయన వెంట డిఎంఎంఒ కొప్పు ప్రసాద్ పాల్గొన్నారు.

## కుల గణన పై బిజెపి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం.

*శాయంపేట, మే 2, (ప్రభాతవార్త)*

మండల కేంద్రంలో దేశవ్యాప్తంగా చేపట్టబోయే జన గణనలో భాగంగా కుల గణనను నిర్వహించాలని ప్రధానమంత్రి అధ్యక్షతన సిసిపిఏ కీలక నిర్ణయం తీసుకున్న శుభ తరుణంలో బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు రామకృష్ణ మాట్లాడుతూ ఇన్నేళ్ల దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ కుల గణన పై తీసుకుని నిర్ణయాన్ని నేడు భారతీయ జనతా పార్టీ తీసుకోవడం హర్షనీయమని వెల్లడించారు.రాజ్యాంగం లోని ఆర్టికల్ 246 ప్రకారం గణన అనేది కేంద్ర జాబితాలోని 69 అంశంగా ఉందని అందువల్ల జనగణన కులగనన బాధ్యత పూర్తిగా కేంద్ర పరిధిలోనిదేనని పేర్కొన్నారు.రాజకీయ దురుద్దేశంతో కావాలనే కొన్ని రాష్ట్రాల్లో తమకు అధికారం లేకపోయినా సర్వేల పేరుతో కులాల లెక్కలు అశాస్త్రీయంగా సేకరించాయని అన్నారు.ఆ సర్వేల వల్ల గందరగోళం ఏర్పడి సమాజంలో చీలికలు రాకూడదు అన్న ఉద్దేశంతోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నదని ఈ దేశాన్ని 70 ఏళ్ల పాలించినటువంటి కాంగ్రెస్ కులగనానికి ఎప్పుడు వ్యతిరేకమని అభిప్రాయపడ్డారు.స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నిర్వహించిన ఏ జనాభా గననలలో కూడా కులగణను కాంగ్రెస్ ప్రభుత్వాలు చేర్చలేదని 2010 అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కులగణన అంశాన్ని పరిశీలిస్తామని లోక్ సభకు హామీ ఇచ్చి ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేస్తే అన్ని పార్టీలు అనుకూలంగా వారి అభిప్రాయాలు తెలిపిన కూడా కులగణన చేయలేదని ప్రతిపక్షాలు ఈ కులగణన అంశాన్ని రాజకీయంగా వాడుకున్నారన్నారు.తెలంగాణరాష్ట్రంలో సర్వేల పేరుతో



కులగణన నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం సరైన లెక్కలను చూపెట్టక తప్పులతడకగా చూపెట్టడానికి ఇదొక నిదర్శనమని అన్నారు. సర్వేలతో కులగణన చేయడం వల్ల సమాజంలో సందేహాలు వస్తాయని ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకొని దేశంలోని సున్నితమైన సామాజిక నిర్మాణం రాజకీయల వల్ల చెడిపోకూడదని అంశంతో ఈ నిర్ణయం తీసుకోవడం ఒక చారిత్రాత్మక నిర్ణయంగా ఆయన అన్నారు. ఈ కుల గణన వల్ల ఈదేశంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు,బూర ఈశ్వరయ్య, భూతం తిరుపతి, కోమటి రాజశేఖర్, మేకల సుమ, బూత్ అధ్యక్షులు, కడారి చంద్రమౌళి, కన్నెబోయిన రమేష్, ఎర్ర తిరుపతిరెడ్డి, చిందం గణేష్, బత్తుల శ్రీధర్ పాల్గొన్నారు.

## మృతి చెందిన రైతు కుటుంబానికి గొర్రెల పంపిణీ

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన గిరబోయిన బిక్షపతి అనే కౌలు రైతు అప్పుల బాధతో 17.5.2016న ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భూమిని కౌలు తీసుకొని పత్తి పంటల సాగు చేసి పంట దిగుబడి రాకపోవడం వలన 4 లక్షల వరకు అప్పులు అయి, తెచ్చిన అప్పు తీర్చే మార్గం లేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి కూతురు, కొడుకు ఉన్నారు. అట్టి కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసు సొసైటీ వారికి తెలియజేయగా ఆ సంస్థ ద్వారా రూ. 40,000 లు ఆర్థిక సహాయంతో గొర్రెలు కొని ఇతని కుటుంబానికి అందజేశారు. రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు బి. కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్య సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివ రెడ్డి, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గెటి కుమారస్వామి, అంబాల రాజు, మ్యాకమల్ల అశోక్, మంగ అశోక్, రామిడి సూర్య తేజరెడ్డిలు పాల్గొన్నారు.



## పార్ట్ టైం అధ్యాపకుల వేతనాల పట్ల సానుకూలంగా స్పందించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 2 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల వేతనాల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని సానుకూలంగా స్పందించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో 927 మంది పార్ట్ టైం అధ్యాపకులు అత్యంత తక్కువ వేతనాలతో పనిచేసి శ్రమ దోపిడికి గురవుతున్నారని తెలిపారు. అత్యున్నత చదువులైన పిహెచ్డీలు చదివి అతి తక్కువ వేతనాలు పొందుతున్న వర్గం ఏదైనా ఉందంటే అది పార్ట్ టైం అధ్యాపకులే అని, వారికి మినిమం టైం స్కేల్ ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్ట్ టైం అధ్యాపకుల సంఘం గౌరవ సలహాదారుడు డాక్టర్ తిరునాహరి శేషు మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించి, మినిమం టైం స్కేల్ ఇచ్చి ఈ అకాడమిక్ ఇయర్ లోనే పరిష్కారాలు చూపి వారి జీవితాలలో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కారం కానీ ఎడల మళ్లీ సమ్మెకు వెళ్లడానికి కూడా వెనకాడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ నరేందర్ నాయక్ డాక్టర్ సంజీవ్ డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అయోమయంలో బిసి డిగ్రీ గురుకుల విద్యార్థులు

*ఎడ్యుకేషన్ కేయూ, మే 2 ప్రభాతవార్త :*

సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యవేక్షణలో ఉన్న విద్యాశాఖలో అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలతో విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు అయోమయానికి గురవుతున్నారని బిఆర్ఎస్వి సీనియర్ నాయకుడు డాక్టర్ పాలమకుల కొమురయ్య వాపోయారు. రాష్ట్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కళాశాలల సొసైటీ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కళాశాల సొసైటీలు అందులో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వేసవి సెలవులను ప్రకటించారు కానీ అందరిది ఒకదారైతే బిసి వెల్ఫేర్ డిగ్రీ గురుకుల సొసైటీలో ఉన్న పైఅధికారులది ఒకదారిలా ఉంది వేసవిలో మండుతున్న ఎండలతో విద్యార్థులు తాగడానికి చల్లని నీళ్ల లేక కళాశాల్లో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న ఇప్పటివరకు వేసవి సెలవులు ప్రకటించకపోవడంలో అధికారుల నిర్లక్ష్యవైఖరికి అద్దం పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని చాలా కళాశాలల్లో విద్యార్థులకు అధ్యాపకులకు కనీసం ఫ్యాన్లు మరియు ఇతర మౌలిక వసతులు లేకపోవడం వలన విద్యార్థులు అనేకమార్లు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. అంతేకాక మండుతున్న ఎండలతో విద్యార్థిని విద్యార్థులు డిహైడ్రేషన్ కు గురవుతున్నారన్నారు. కావున ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి బీసీ వెల్ఫేర్ డిగ్రీ గురుకుల విద్యార్థులకు వేసవి సెలవులు ప్రకటించాలని అలాగే కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు కత్తెరపల్లి దామోదర్. కేయూ ఇంచార్జి జెట్టి రాజేందర్ జిల్లా,కో ఆర్డినేటర్ అరురి రంజిత్, యూనివర్సిటీ నాయకులు కొనుకటి ప్రశాంత్ రమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

